Registered No. 1118

ఆంధ్రపత్రిక

విడిచ: ౫ అణా.

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA

Editor
S. SAMBHU PRASAD

Vol. 28 ★ మదరాసు 7-10-41 మంగళవారము MADRAS, TUESDAY OCTOBER 7, 1941 ★ No. 185

ఆర్షరసాయనశాల
ముత్యాల (కృష్ణా)
మా ప్రసిద్ధౌషధములను ఒకసారివాడియాడుడు:
1. అభ్రకభస్మము (అమృతమువంటిది)
2. వసంతకుసుమాకరము (ప్రమేహములకు పెన్నిధి)
3. మహాసూతికాభరణము (బాలింతలకు పరమౌషధము)
4. సువర్ణ సుందరరసము (సర్వమేహములకు సంజీవి)
5. క్షీరబలాతైలము (వాతరోగములకు వజ్రాయుధము)
6. మహా సూర్యావర్తి (పైత్యరోగాలను పారదోలును)
ఇంకా సమస్తాయుర్వేదౌషధములు దొరుకును. స్వయముగా వచ్చిగాని, ఉత్తరప్రత్యుత్తరములద్వారాగాని సలహా పొందవచ్చును.
Consulting Physician:—
ఆయుర్వేదభూషణ నెం. 6.
వేటూరి శంకరశాస్త్రి, ఎ.ఎం.ఎ.సి.

బహిష్టు వీళారణమువల్ల నైన అగిపోయిన గర్భము మన్నుటకై "ఋతుప్రవర్తిని" గవర్నమెంటు రిజిష్టరు, నిర్పాటురమైనది. ఒకరోజులో పర్యవసానమును. రు 2/- "వర్షిత" సంతానసోపానమునకు తొల్మెట్టు రిక్షము నకు రు. 1/8-. భాష్యతమునకు రు. 3/- Kaviraj R. N Chakravarty, 24, Debendra Ghosh Road. Bhowanipore, Calcutta. Phone South 308

శ్రీదుర్గాకళామందిరము
బెజవాడ.
4-10-41 శనివారం
మొదలు
ఇందిరావారి తెలుగుటాకీ ఫిల్ము
ఇల్లాలు
మిస్. కాంచనమాల, లక్ష్మీరాజ్యం రాజేశ్వరరావు, సూరిబాబు వగైరా.
బ్రిటిషు మూవీటోను వారి తెలుగు యుద్ధవార్తాఫిల్ము చూపబడును.
రాబోవు తెలుగుటాకీ:—
కస్తూరివారి
అపవాదు

మీనోటిని, పండ్లని, శుభ్రపరచుకొనుటకు సరియైన పద్ధతిని తెలుసుకోండి

వద్దు! అరుచికరమైన పదార్థాలను నోటిని శుభ్రపరచుకోటానికి ఉపయోగించడంలో ఏమీ అర్థంలేదు. నోరు శుభ్రంగా ఉంటే వాసనకూడా శుభ్రంగా ఉండాలి. నోరు అశుభ్రంగాఉంటే దుర్వాసన పుడుతుంది.

అవును! గిబ్సు డెంటిఫ్రిస్ నోటికి రుచికరముగా ఉంటుంది. దానియొక్క రుచి క్రిముల్ని నాశనంచేస్తుంది. ఇది పండ్లలోని మలినాన్నంతాపోగొట్టి తెల్లగా ముత్యాలవలె ప్రకాశింపచేస్తుంది. నోటిని శుభ్రపరచి, సువాసన నిస్తుంది. ఖరీదు తక్కువైనప్పటికి చాలాకాలంమన్నుతుంది.

Gibbs Dentifrice

ప్రత్యేక ఉచిత బహుమానము
నేడే పండ్లను శుభ్రపరచుకోటానికి సక్రమమైన మార్గాన్ని అవలంభించండి.
భద్రమై చాలాకాలమున్నే గిబ్సు డెంటిఫ్రిస్ మచ్చుకోసం Dept. GD. 263,
Post Box 822, Bombay వ్రాయుము.
GD 6—568 TL. D. & W. GIBBS LTD., LONDON, ENGLAND

చెవుడు

"చెవుడు పోగొట్టునది" చెవుడుగాని, చెవికిసంబంధించిన మరి యేజబ్బయినగాని పోగొట్టునట్టి ఒక గొప్ప అద్భుతమైన క్రొత్తమందు. ఎంతకాలమునుండి ఉన్న చెవుడైనను, నిస్సంశయముగాపోవును. చెవిటివారు స్వచ్ఛముగావిందురు. చెవుడు కొంచెమైనను, ఎక్కువగా నున్నను, పూర్తి చెవుడైనను, తీరని చెవుడైనను, జ్వరమువలన గాని, వరములబలహీనతవలనగాని గొంతునసవలనగాని, ముక్కుమరియు ఇతర అవయవములకల్లగాని కలిగిన చెవుడైనను అనుమానములేకుండ మానును. చీముకారుటకూడ ఆగును. మరియు వినికిడిశక్తి శాశ్వతముగ నుండును ఈ ఔషధముచే వేనకువేలు చెవిటివారు బాగుగా వినగల్గుచున్నారు ధర రు. 5 పోస్టేజి అ. 9
ఏజంట్లు:—అప్పా అండు కంపెనీ, 286, జైనాబజారు రోడ్డు, మద్రాసు.

యశస్సు సంపాదించునంతటి జీవితము చెడిపోవునంతటి స్థితివరకూవచ్చెను



మిమ్ముగా నున్నప్పుడు, తేర్పడ కాలమునందు, ఎల్లప్పుడు అలసట కెందిన, మనస్సాంతి లేక పోయిన

హార్లిక్స్ సేవించుడు

మిమ్ములను "ఉదయాది ఆరోగ్యత" మండి రక్షించును. మీరు సుఖనిద్ర జెందెదరు, ఉత్సాహములో లేచెదరు, కోల్పోయిన చైతన్యమును త్వరలో సంపాదింతురు

H. 1601

శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
హెడ్డాఫీసు: ఏలూరు.
శాస్త్రోక్తమైన, గుణవంతములయిన సమస్త ఆయుర్వేద ఔషధములు యుద్ధపూర్వపు ధరలకు విక్రయించబడును.
కేటలాగు ఉచితము.

రోజాపుష్పలేహ్యం
మధురమయినది. మలబద్ధకము, అజీర్ణము, గర్భనాయువు, మూలవ్యాధి మొదలైన వాటిని హరించి కాలవిరేచనమును చక్కగా కలిగించును. 15 తులిడబ్బి రు 0-10-0 వి.పి. చార్జి రు 0-7-0.
పి. శి. ఏ. అండు కంపెని,
ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా.
No. 2

కావలెను
ఆంధ్రదేశములో ప్రాతినిధ్యము లేని అన్ని జిల్లాలలోను ముఖ్య పట్టణములలోను, మంచి లాభదాయకమైన మందులపై పనిచేయుటకు, ఆర్డరుఫైజర్లు, రిప్రజంటేటీవులు కావలెను.
వివరములకు వ్రాసుకొనుడు:—
డెక్కన్ అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్,
హెడ్డాఫీసు: బెజవాడ.

ఇండియన్ బ్యాంకు, లిమిటెడ్.
1941 సం॥ సెప్టెంబరు 1-వ తేదీనుండి మద్రాసులోని అన్ని ఆఫీసులలోను (హెడ్డాఫీసు సహా) సరెంటు అకౌంట్లుమీద సంవత్సరమునకు నూటికి ¾ (ముప్పాతిక) చొప్పున మాత్రమే వడ్డీ యివ్వబడును.



ప్రఖ్యాతి కెక్కిన షిలింతార కుర్లీద్
యిట్లు చెప్పినది:—
"కోల్గేట్సు ఫాన్‌కన్ టాల్కం పౌడరు సౌందర్యమునకు అమూల్యమైన దోహదము"
పుష్కలముగానుండుటకు, స్నానానంతరము వెంటనే కోల్గేట్సు టాల్కం పౌడర్లను అద్దుకొనుడు. అవి ఎక్కువ చమటను పీల్చివేసి మిమ్ములను గంటలకొలదిసుఖముగాను, కోమలముగాను నుంచును. చికాకును పోగొట్టుకొనుటకు యిది సులభమైన, సౌఖ్యమైన మార్గము.
కోల్గేట్సు ఔషధములచే తయారు చేయబడిన శ్రేష్టమైన బేబీ టాల్కం అందుచేతనే అది బిడ్డల చర్మమునకు చలువజేయుచున్నది. మీ బిడ్డలను క్రిములనుండి, వ్యాధులనుండి కాపాడుడు.
ఈ శ్రేష్టమైన టాల్కం పౌడరు మీ చర్మమును మృదువుగాను, సువాసనగానూ నుంచును గాన మీ యిచ్ఛవచ్చినన్నిసారులు కోల్గేట్సును అద్దుకొనుడు.

COLGATE'S TALCUM POWDERS

కావలెను
కమీషనుపద్ధతిపై భవానితివాచీలు చేతిసంచులకు ఆర్డర్లు కావ్వాసుచేయుటకు ఏజంట్లు కావలెను. వివరములకు:-Moorthy Industrials, Bhavani. S. India.

— పరుపులు దూది —
పరుపులు దిండ్లు వగైరాకు కుపయోగించు అన్నిరకముల దూది మా వద్ద తగినంత నిలువ కలదు. మార్కెటులకు, ధరలకు వ్రాసి చూడగలరు.
V. C. M. SWAMY CHETTY, & SON, Cotton Waste Merchants, Coimbatore.

CHEMICALS
MINERALS & FERTILISERS
R. S. KOTHARY & Co.
POST. BOX. 650. CALCUTTA. PHONE. B.B.562.
తకమంజరి ప్రాచీన తెలుగు శతకముల వెల రూ. 1-0-0. భక్తిసంపుటము ప్రాచీనశతకముల క్రోడీకరణము.
ఆంధ్రగ్రంథమాల, 7, తంబుచెట్టివీధి, మద్రాస్.

నెలకు రు. 895/-లు సంపాదించుకొనుడు
ధనదేవత మీ తలుపుతట్టుచున్నది.
మీరు నెలకు రు. 895/-లు సంపాదించుకొనదలచిన మా అమెరికన్ న్యూగోల్డు యేజన్సీ తీసికొనుడు. ఈ బంగారంతో గీటురాయిమీద గీస్తే అసలు బంగారం వంటి గీతే పడుతుంది. అసలు బంగారాన్నిలాగే దీనినీ సాగగొట్టవచ్చు, కత్తిరించవచ్చు, దీనితో చేసిన అన్నిరకాల ఆభరణాలూ మా స్టాకులో వున్నాయి. మీరు ఏజన్సీకోసం వెంటనే వ్రాయండి, 6 తు॥ అమెరికన్ కొత్తి బంగారం, రెండు ఫాన్సీ గాజులూ, ఒకజత చెవిపోగులు, ఒక జాంబాయి ఫోటో వుంగరం, వక గుండీల జత నమూనాగా పంపిస్తాము. మంచి అనుభవం గల ఏజంట్లకు అన్నివిధముల తగిన సదుపాయములూ చేయబడుతాయి నమూనా సెట్టు వగైరాలకు వ్రాయండి. (2-70)
AMERICAN TRADING CO., (A.P.) JULLUNDUR CITY.

కేశ సంతుష్టి
ప్రకాశమానమగు కేశములు పుష్కలముగా పెరుగుచుండినయేడ స్త్రీయైనను గర్వపడును. స్త్రీల సౌకర్యార్థమై రాయల్ అండ్ రన్‌కిన్స్ వారు అట్టి తలనూనెను తయారుచేసిరి.
కాన్థరిడైన్ తలనూనె

సోల్ డిస్ట్రిబ్యూటర్లు:— ది ఐడియల్ ఏజన్సీస్, 148, రాయ్డు, మద్రాసు.
హెడ్డాఫీసు:—అమెరికన్ రీసర్చి హెల్తుసొసైటి, లిమిటెడ్, 6, హెరాల్డ్‌స్ట్రీట్, కలకత్తా.

WANTED
WRITE TO-DAY FOR OUR FREE Illustrated Booklet and Prospectus with specimen of our Beautiful Art Calendar's Albums and Earn Rs. 50/- to Rs. 100/- monthly by securing orders. No Risk, No Security. Apply, Glasgow Printing Co., Howrah.

నోటీసులు

మదనపల్లి డిస్ట్రిక్టు మునసబు కోర్టు
O. P. 41 of 1941
పిటీషనరు:- లంకిపల్లి వెంకటప్ప భార్య అక్కమ్మ సాకిన్-వాయిల్పాడు తాలూకా కదిరాయ చెరువు గ్రామం మజరా చెరువు ముందర పల్లె.
వైనిక్కాయల గురప్పవల్ల పోతి వెంకటప్పకు చెందవలసిన ప్రొనోటు వాకీ రు. 147-4-0 పైకి మూడింట ఒక భాగము రు. 49-1-4 రాబట్టుకొనుటకు వార్సు సర్టిఫికేటుకు పిటీషనరు మనవు దాఖల్ చేసినది. ఆక్షేపణ గలవారు 28-10-41 తేదీన పైకోర్టులో హాజరు కావలెను.
మదనపల్లి 3-10-41. } పి. శ్రీనివాసయ్య, బి. ఎ. బి. ఎల్. ప్లీడర్.

తెనాలి మునిసిపాలిటీ, తెనాలి
Rc. No. 3 T. P/41
ఇందుమూలమున తెలియజేయునదేమనగా, (1933 లో జారీ అయిన మద్రాసు టౌను ప్లానింగు రూల్సులోని 34 (ఎ) రూలుక్రింద) ఈక్రింద ఉదహరింపబడిన ప్రచురణ తెనాలి మునిసిపల్ కౌన్సిలుఆఫీసు నోటీసు బోర్డుమీద ది 20-8-41 తేదీన, ది 4-10-41 తేదీన ప్రచురింపబడినది.
"ది 15-8-41 తేదీన జరుపబడిన మీటింగులో, తెనాలి మునిసిపల్ కౌన్సిలువారు సెక్షన్ 9, సబ్‌సెక్షన్ (1) క్రింద ఈదిగువ తీర్మానమును ఆమోదించడమైనది. ఇందు మూలముగా మద్రాసు టౌను ప్లానింగు ఆక్టు 1920 (మద్రాసుఆక్టు VII 1920) సెక్షన్ 10 క్రింద తెలియపర్చడమైనది.
మద్రాసు టౌను ప్లానింగు ఆక్టు 1920 (మద్రాసు ఆక్టు VII 1920) సెక్షన్ 9 (1) క్రింద తెనాలి మునిసిపల్ కౌన్సిలువారు 2 వ వార్డు 14 వ బ్లాకులోని యావత్తుభూమిని (ఆ బ్లాకులోని 451, 452, 453 సర్వే నెంబర్లలోని కాల్వలభాగము పోను) మిగతా 28 ఎకరముల 55.4 సెంట్ల ఆవరణకు టౌను ప్లానింగు స్కీము తయారుచేయుటకు నిర్ణయించడమయినది."
"స్కీములో చేర్చబడిన యావత్తు భూమి యొక్క ప్లాను (మాప్ 1) మునిసిపల్ ఆఫీసు నద్ద ఆఫీసుగంటలలో తనిఖీనిమిత్తము ఉంచబడును."
మద్రాసు టౌనుప్లానింగుఆక్టు 17వ సెక్షన్ క్రింద, కౌన్సిలుయొక్కగాని, జబ్బాబిదారీల అధికారియొక్కగాని, అనుమతిపొందనిచో సదరు స్కీములో ఇమిడియున్న స్థలములో ఏవిధమైన, కట్టడములుగాని, పనులుగాని, సదుపాయములకు కంట్రాక్టుగాని ఏపరును చేయకూడదు.
తెనాలి మునిసిపాలిటీ } యస్. క్రిష్ణయ్యచెట్టి, కమీషనర్.

గంటల పంచాంగం

శ్రీవృష సం॥ ఆశ్వ బ॥ తృతీయ
1941 సం॥ అక్టోబరు 8 బుధవారం
బు॥ తృ సా 5-18 భ ప 3-54 వర్జ్యం
తె 5-15 మొ.
బ॥ చతుర్థి అక్టోబరు 9 గురువారం
గు॥ చ రా 7-24 కృ సా 6-31 శే వర్జ్యం
ఉ 6-57 కు.

ఆంధ్రపత్రిక
1941 సం॥ అక్టోబరు 7-వ తేదీ
మంగళవారము

దేశరక్షణ సలహాసంఘము

దేశరక్షణసలహాసంఘము ఎట్టకేలకు సమావేశమైనది. ఈ సంఘమునకును, గత వత్సరము ఆగస్టు మాసమున రాజప్రతినిధి ప్రకటనయందు సూచింపబడిన యుద్ధసలహాసంఘమునకును, సంబంధము లేదని అధికారు లనవచ్చును. కాని ఆ విషయమై, ప్రజలకు నచ్చజెప్పుట కష్టసాధ్యము. ఆ గస్టు ప్రకటనయందు రాజప్రతినిధి రెండు సూచనల గావించియుండెను. అందొకటి, రాజప్రతినిధి కార్యవర్గమును విస్తరింపజేయుట. రెండవది యుద్ధసలహాసంఘమును యేర్పరుచుట. ఆ రెండుసూచనలను గూడ భారత రాజకీయనాయకులు ప్రతిఘటించుటచే అపుడు విరమించుకొనిరి. కాని వానినే ఇపుడు, తీరిగి రాజప్రతినిధి కార్యవర్గమున కిటీవల గావించిన క్రొత్తనియోజనముల రూపమునను, ప్రస్తుత రక్షణ సలహాసంఘనిర్మాణమునను అమలు జరిపిరి.

భారతరాజకీయపక్షములు ప్రతికూలముగ నున్న వని తెలిసియే, రాజప్రతినిధి, ముస్లింలీగును గాని, కాంగ్రెసునుగాని, ఈ సంఘమునకు ప్రతినిధులను పంపవలసిన దని కోరియుండలేదు. అట్టినో, రాజప్రతినిధి యుద్ధ సలహా సంఘ సభ్యులకు స్వాగత మొసగుచు, ఆ సంఘమునందు గల సభ్యులు ప్రజాప్రతినిధులనియు, దేశమునం దన్ని వర్గముల ప్రతినిధులును అందు గల రనియు నుడివియుండుట సాహసము. భారత ప్రజాబాహుళ్యమునం దత్యధికభాగమునకు కాంగ్రెసుపక్షము ప్రాతినిధ్యము వహించుచున్నదను విషయమును, బ్రిటిషు అధికారు లైనను కాదనజాలరు. భారత దేశము స ఇపుడు తిరిగి యెన్నికలు జరిగిన యెడల కాంగ్రెసు ఆధిపత్యమే స్థిరపడు నని భారతమంత్రి అమెరీగారు గూడ అంగీకరించియుండిరి. మహమ్మదీయ ప్రజా బాహుళ్యమునకు, ముస్లింలీగు నాయకత్వము వహించుచున్నదను, రాజప్రతినిధియే అంగీకరించుచుండెను. అట్టి కాంగ్రెసు ప్రతినిధిగాని, ముస్లింలీగు ప్రతినిధిగాని, ఈ దేశరక్షణ సలహాసంఘమున నొకరైనగలరా? ముస్లింలీగు సభ్యులలో కొందరు ఈ సంఘమున సభ్యత్వమును అంగీకరించినందులకు జరిగిన రసాభాసమంతను రాజప్రతినిధిగా రపుడే మరచియుండగలరా? రాష్ట్రీయప్రభుత్వముల ప్రధానమంత్రులందరును దేశరక్షణసలహాసంఘమున సభ్యులుగనుందురని రాజప్రతినిధి ఇదివరకు దెలిపియుండెను. బ్రిటిషుప్రభుత్వ వైఖరివలన, ఇప్పుడీ దేశమున యేడురాష్ట్రములలో మంత్రివర్గములే లేవు. మిగిలిన నాల్గు రాష్ట్రములయందును, పంజాబు, బెంగాలు, అస్సాము రాష్ట్రముల ప్రధానమంత్రులు ఈ సంఘమున సభ్యత్వమునకు రాజీనామాల నొసగియుండిరి. అట్టిచో నిది ప్రజాప్రతినిధులసంఘ మని నుడువుట కంటె, హాస్యాస్పద ముండగలదా?

ఈ సంఘమునలన భారతదేశమున నిపుడు వ్యాపించియున్న 'అపోహ'లు తొలగు ననియు ప్రజాబాహుళ్యమునకు యుద్ధప్రయత్నములపై అధికతర మగు అభిమానాదరణల గల్గింపగలదని యు ఆశించుచుంటి నని రాజప్రతినిధి నుడివెను. వారి ఆశయము లిట్టి సంఘమువలన నెటుల ఫలించునో దురూహ్యముగనున్నది. యుద్ధ ప్రయత్నములయెడల, ప్రజలలో ఇప్పటికంటె నుత్సాహమును గల్గింపవలె ననినయెడల, నిజమగు ప్రజానాయకుల సహకారమును సంపాదింపనిది యెటుల సాధ్య మగునో దెలియకున్నది. యుద్ధసలహాసంఘ సభ్యులు, తమప్రాంతములకు పోయి, ప్రచార మొనర్పవచ్చును. కాని దేశమున రాజకీయప్రతిష్టంభన తొలగనంతవరకు, భారతజాతీయాశయములు సంతృప్తిపరుప నంతవరకు, ప్రజాబాహుళ్యమునం దట్టిప్రచార మెట్టి యుత్సాహమును గలిగింపజాలదు. భారతీయులయం దిపుడు వ్యాపించి యున్న 'అపోహ'లు భారత స్వాతంత్ర్యసమస్య యెడల, బ్రిటిషు ప్రతికూలవైఖరిచే నేర్పడినవి. బ్రిటిషువైఖరియందు మార్పు గలిగిననే గాని—కేవలము ప్రచారమువలన— ఆ 'అపోహ'లు తొలగజాలవు,

బ్రిటిషు ప్రభుత్వము వారు నిజముగ భారత ప్రజాబాహుళ్యపు సహాయమును సంపాదించ దలచిన యెడల, నిట్టి పద్ధతి నవలంబించుట విచిత్రము. ప్రభుత్వమువారి కిపుడు లభించుచున్న సహాయము కంటె ఈ దేశరక్షణ సలహాసంఘమువలన క్రొత్తగ గల్గు ప్రయోజన మెద్దియు నుండదు. దేశరక్షణ వ్యవహారములలో ప్రజాభిప్రాయమును దెలియవలె ననినయెడల, సైనికశాఖకు భారతశాసనసభ్యులు గల వేరొక "రక్షణసలహాసంఘము" ఇదివరకే యున్నది. అందుండునది, భారతశాసనసభయందలి వేర్వేరు పక్షముల ప్రతినిధు లగుటచే, వారొనగు సలహాలకు యెక్కువ అధికార ప్రామాణ్యము లుండును. కేవలము ప్రభుత్వనియోజితు లగు దేశరక్షణ సలహాసంఘసభ్యుల విషయ మట్టిదిగాదు. అందుచే నీ సంఘము అనవసర మగుటయే గాక, రాజప్రతినిధి ఆశించిన ఫలితములగూడ సాధింపజాలదు. భారత దేశము స్వచ్ఛందముగ సంగ్రామనిర్వహణమునకు తోడ్పడుచున్న దని ప్రపంచమునకు గన్పరుపదలచినను, లేక ప్రజల సహకారమును ఇతోధికముగ పొంద దలచినను గూడ, భారత జాతీయాశయముల సంతృప్తిపరచి "రాజబాట" ననుసరించుట యుక్తము. ఇట్టి ప్రక్క-బాటలవలన కార్యసాధకము గాదు.

చెన్నపురి ఆరోగ్యము

1940 సంవత్సరమున చెన్నపురి మండలి ప్రజారోగ్యము అన్నిశాఖలయందును అభివృద్ధిని కనుపరచుచున్నందులకు కార్పొరేషను ఆరోగ్యశాఖవారిని అభినందించవచ్చును. నగరమున యేటేట చెలరేగెడి జంటుజాడ్యము ప్రధానమీ సంవత్సరమున చాలవరకు తగ్గినది. శిశుమరణసంఖ్యయందును, ప్రసూతి మరణసంఖ్యలందును కూడ తగ్గింపుకన్పించుచున్నది. మొత్తము మరణసంఖ్యకంటె జననసంఖ్య 7,113 లు హెచ్చు. 1911 మొదలు 1940 వరకు ఈ ముప్పదియేండ్లలోను మరణములకంటె జననములు ఇంత హెచ్చువలను ఎన్నడును చూపియుండలేదు. 1939 వ సంవత్సరములో కంటె 1940 లో మరణముల సంఖ్య 3683 తగ్గుట కూడ ప్రశంసనీయమే. అంటువ్యాధులలో చాలభాగము అపరిశుభ్రతవలనను, అశాస్త్రీయ జీవితవిధానము వల్లను వ్యాపించుచుండును. పరిసరములను పరిశుభ్రముగ నుంచుకొని, శాస్త్రీయమగు చికిత్సాపద్ధతుల నవలంబించినచో అంటువ్యాధులను పూర్తిగా నిర్మూలనము చేయవచ్చును. మసూచి వలన 1939 లో 268 మంది మరణించగా 1940 లో 31 రు మాత్రమే మరణించుటకు పౌరులలో అత్యధిక సంఖ్యాకులు టీకాలను వేయించుకొనుటయే కారణమని నమ్మదగును. ఈ విషయములో ఇంకను పురజనులు ఆరోగ్యశాఖవారికి పూర్తిగ తోడ్పడుటలేదని ఆరోగ్య శాఖాధికారి సూచించు చున్నాడు. టైఫాయిడు, బోదకాలు మొదలగు జాడ్యములను పూర్తిగ నివారించవలె ననిన మూయబడిన మురికినీటికాలువలను, పరిశుభ్రమగు పాయిఖానాలను యేర్పాటు చేసిననే గాని నూతన గృహనిర్మాణమునకు అనుమతించరాదని ఆరోగ్యశాఖాధికారి చేయు సలహా గమనించదగి యున్నది.

అన్నిసంఘములకంటె మహమ్మదీయులలో శిశుమరణముల సంఖ్య హెచ్చుగా నున్న దని నివేదికను బట్టి తెలియగలదు. ఇందుకు మహమ్మదీయ స్త్రీల ఘోషాపద్ధతులే ముఖ్యకారణమని యూహింపవచ్చును. నగరమందలి పాఠశాలలలో చదువు 46,707 గురు బాల, బాలికల ఆరోగ్యమును పరీక్షించుటకు నల్వురు మగ ఇన్‌స్పెక్టరులు, ఇద్దరు ఆడ ఇన్‌స్పెక్టరులుమాత్రము చాలరు. కావున ఇన్‌స్పెక్టరుల సంఖ్యను కనీసము రెట్టింపు చేయవలసియుండును. ఇంటింటికి మోసుకపోయి అమ్మెడి పాలు, పెరుగు, నెయ్యి మొదలగు పదార్థములు అపరిమితముగ కల్తీచేయబడియున్నట్లు రుజువైనప్పటికిని, అధికారులు వీనిని నివారింపలేకపోవుట శోచనీయము. యుద్ధపరిస్థితులవలన ముసుగునీటికాలువల విషయములోను, ఫ్లష్-అవుట్ లెట్రిన్‌ల నిర్మాణమందును 1939 లో కంటె తక్కువపని జరిగెను. యుద్ధసన్నాహమునందు మునిగి నగరపాలిశుధ్యమును ఉపేక్షించుట యుక్తము కాదు.

మదరాసు వీధులును మార్కెటులును ఈ నగరమునకు కళంకమూపాదించునట్టివి యని చెప్పుటలో అతిశయోక్తి లేదు. నడివీధులలో నానాచెత్తా చెదారము పారవేయుటయును, మలమూత్ర విసర్జనము కావించుటయును శుద్ధ అనాగరక లక్షణములు. ఇంతవరకు వీనిని కట్టుబాటు చేయలేకపోవుట కార్పొరేషను అధికారుల యసమర్థతకు నిదర్శనము. ఈ విషయమున పౌరులు తమ బాధ్యతలను గుర్తింపకుండుటయు శోచనీయమే. శ్రీ సత్యమూర్తిగారు మేయరుగనున్నపుడు ప్రారంభింపబడిన నగరపారిశుధ్య ప్రచారము అంతటితోనే ఆగిపోకుండినచో కొంతమేలు చేకూరెడిదేమో! ఇక మార్కెటుల విషయములో ప్రైవేటుమార్కెటుల నన్నిటిని కార్పొరేషనువారే క్రొనిచేసి, అభివృద్ధిచేయువరకు మోక్షము కనుపించదు. మొత్తముమీద 1940 సంవత్సరము లోగడసంవత్సరముల కంటె సర్వవిధముల అభివృద్ధిని సూచించు చున్నందులకు సంతోషించవలసినదే.

ఆస్ట్రేలియా కార్మికమంత్రివర్గ నిర్మాణం

ప్రధాని కర్టిను గారి ప్రకటన

నేడు అధికార స్వీకరణము

యుద్ధప్రయత్నముల కానుకూల్యము

కాన్‌బరా, అక్టోబరు 7:—

కర్టిన్ గారి క్రొత్తలేబర్ పార్టీ మంత్రివర్గము నేడు (మంగళవారము) ఉదయము 11½ గంటలకు ఆస్ట్రేలియా గవర్నరు జనరలులార్డుగోరీగారియెదుట రాజభక్తి ప్రమాణము గైకొనిరి.

క్యాన్‌బరా, అక్టోబర్ 6:—

ఆస్ట్రేలియా మంత్రివర్గములోని వారి పేర్లు ప్రధాని కర్టిన్‌గారిచే ప్రకటింపబడెను.

ప్రధాని కర్టిన్ గారు దేశరక్షణమును సమన్వయముచేయుశాఖ (డిఫెన్సు కో-ఆర్డినేషను) మంత్రిగానూను నుండును.

ఫోర్డు సైనికశాఖమంత్రి; చీఫ్‌లీగారు కోశాధికారి, ఎవాటుగారు అటార్నీ జనరలు విదేశాంగశాఖమంత్రి; బీస్లీ సప్లయి శాఖ, డెవలప్‌మెంటు శాఖమంత్రి; కాలిన్స్ దేశాంతరశాఖమంత్రి; మాకిన్‌గారు నౌకా, మందుసుండు ఉత్పత్తిశాఖమంత్రి; హాలోవే గారు సోషల్ సర్వీసెసు, ఆరోగ్యశాఖ మంత్రి; కీనుగారు వాణిజ్యము, సుంకములు, కార్మికనిర్వాహకవర్గ ఉపాధ్యక్షుడు; డ్రేక్ ఫోర్డు విమానశాఖ, సివిల్ వైమానికశాఖ; స్కల్లీ వాణిజ్యశాఖమంత్రి, ఆఫీసు పోస్టు మాస్టర్- జనరలు, వార్తా ప్రచారశాఖ మంత్రి; వార్డు, లేబర్, నేషనల్ సర్వీససు శాఖమంత్రి. ప్రొస్టుగారు రిపాట్రియేషను, నార్ సర్వీసస్ హోమ్సుశాఖమంత్రి; డెడ్‌మెనుగారు యుద్ధనిర్వహణము, పారిశ్రామిక పరిశోధన శాఖ మంత్రి; లాజికిన్‌గారు హోంసెక్రటరీ, ఫ్రేజర్ వెలుపలిప్రాంతముల మంత్రి; కామరాన్ విమానోత్పత్తిశాఖ మంత్రి; లాసన్ రాకపోకల శాఖ (ట్రాన్సుపోర్టు).

యుద్ధమంత్రివర్గము

యుద్ధ మంత్రివర్గములో కర్టిను, ఫోర్డు, ఫీఫ్‌లీ, ఎవాట్, బీస్లీ, మాకిన్, డ్రేక్‌ఫోర్డు గార లుందురు. బీస్లీ, ఎవాటు, మాకిన్ గారలు ఆస్ట్రేలియా యుద్ధకాన్సిలులో నిదివరకు సభ్యులుగానుండిరి. లేబర్‌పార్టీవారు అధికారము స్వీకరించుటకు తయారుగా నుండవలెనని బీస్లీ, ఎవాటుగార్లు కోరుచుండిరి. సెనేటర్ కాలిన్సుగారు సెనేటులో ప్రభుత్వ ప్రతిపక్షనాయకుడుగా నుండెను. ఫీఫ్‌లీ గారు యిదివరకు స్కూలియను నాయకత్వమున సేవ్వడియుండిన లేబర్ ప్రభుత్వములో మంత్రిగానుండెను. డెడ్‌మానుగారు స్కాట్లాండు వాస్తవ్యుడు. గత ఐరోపాయుద్ధములో సామ్రాజ్య సేనలలోను భారతసేనలోను పనిచేసి 1922 సం॥లో ఈయన ఆస్ట్రేలియా చేరియుండెను.

కానేగారు అమెరికా సం॥ రా॥లలో ఆస్ట్రేలియా రాయబారిగా నియమింపబడినప్పుడు, ఆయనస్థానము డెడ్‌మానుగారు లేబర్‌పార్టీ పక్షమున జయించియుండిరి.

ఈ మంత్రివర్గములో గల మంత్రివర్గము వలె 19 మంది మంత్రులుకలరు. మాకిన్‌గారు యితివరకు ప్రజాప్రతినిధి సభ స్పీకరుగా నుండెను. కామరాను, ఫ్రేజరు, కీను అప్‌టీ గారలు సెనేటుసభలో సభ్యులు. వీరితో కాలిర్సును కలుపుచో యిప్పుడు మంత్రివర్గమునకు సెనెటులో 5 స్థానము లుండును.

ప్రధాని ప్రకటన

క్రొత్తఆస్ట్రేలియా మంత్రివర్గములోనివారి పేర్లను ప్రకటించిన తరువాత ప్రధాని కర్టిన్ గారిట్లు చెప్పిరి:—

దేశము నెదుర్కొను ప్రధానతమమగు సమస్య యుద్ధమని నేను తలచుచున్నాను. శత్రు నెదుర్కొనుటలో ఆస్ట్రేలియా శక్తి సామర్థ్యముల నన్నిటిని, యావత్తు సంపదను వినియోగించుట అవసరమగుటచే సైనిక శాఖకు నేను డిప్యుటీ ప్రధానమంత్రి యగు ఫోర్డును నియమించితిని.

యుద్ధనిర్వహణమెంత ముఖ్యమో గ్రహించి ప్రధానమంత్రులను నియమించెదని యిచ్చట తలంపబడుచున్నది.

లేబర్‌పార్టీ కార్యదర్శి

మ్యాటెస్సుగారు లేబర్‌పార్టీ కార్యదర్శిగా నెన్నుకొనబడిరి.

మంత్రివర్గము బలీయమైనది

ఈ మంత్రివర్గము మంచిమంత్రివర్గమే. దీనిలో చాలమంది సమర్థులు కలరు. వీరిని పార్లమెంటరీ లేబర్‌పార్టీవా రెన్నుకొనిరి. మంత్రులందరు ఒక్కనివలె కలసిమెలసి పని చేయువారుగానే యున్నారు. దీనిలో ముఖ్యులు కర్టిన్, ఎవాయి, బీస్‌లీ గారలుగా నుందురు. దీనిలో బకరిద్దరు అనామకులు గూడ నున్నారు. ప్రధానికే స్వాతంత్ర్యమున్నచో వీరిని నియమించియుండెడి వారు కారు. మొత్తముమీద ఈమంత్రివర్గము పడిపోయిన మంత్రివర్గమంతే బలియమైనదే. అని ఆస్ట్రేలియా రాజకీయములలో బాగుగా అనుభవము కల ఒక పత్రికావిలేఖరి వ్రాయుచున్నాడు.

ఆస్ట్రేలియా యుద్ధపాలసీ

ప్రధాని కర్టిన్ ప్రకటన గావింపనుండుట

సిడ్నీ, అక్టోబరు 7:—

100 మిలియనుల ఋణమును జారీచేయునప్పుడు క్రొత్తప్రధాని కర్టిన్‌గారు నేటి రాత్రి యుద్ధపాలసీని గూర్చి ముఖ్యమగు ప్రకటన గావించునని తలంపబడుచున్నది.

టర్కీ-జర్మనీ రాయబారాలు

ఆఖరుఘడియల్లో తెగుట

అంకారా, అక్టోబర్ 7:—

టర్కీ - జర్మనీ వర్తకరాయబారాలు ఆఖరుఘడియలలో చెడినట్లు, ఒకవారంలోగా ఒడంబడిక కుదరదనియు తెలియుచున్నది.

(1) టర్కీ మారకంరేటు జర్మనీకి అనుకూలంగా మార్చాలని జర్మనీకోరుట చేతను (2) రెండుదేశాలు ఒండొరులకు అరువుఇచ్చుకొనుటకు ఒప్పుకోనంగునను, (3) టర్కీ సామానులు జర్మనీకి తెచ్చియివ్వాలని జర్మనీ కోరగా ఇస్తాను బులులోనుండే జర్మనీ తీసుకోవాలని టర్కీ కోరుచున్నందునను రాయబారాలు చెడినవని తెలియుచున్నది.

లండను, అక్టోబర్ 7:—

సోవియటు ప్రభుత్వం మధ్యాన్హం ప్రకటన యిట్లు గలదు. 6 వ తేదీ రాత్రి మానేనలు అన్ని ప్రాంతములందు శత్రువు నెరుక్కొని యుద్ధం చేసినవి.

జర్మను ట్రాలరు ముంచబడుట

మరిరెండు తగులబడెను

లండన్, అక్టోబరు 6:—

బెల్జియనుకోస్టా సమీపమున యీవాళ ఉదయం బ్రిటిషువారాట విమానాలు 4 జర్మను సాయుధ ట్రాలర్లపై దెబ్బతీసెను. ఒకటి మునిగిపోయెను. రెండు తగులబడెను. మిగిలిన ట్రాలరు ఫిరంగులు కొంత పోరాటం జరిగిన మీదట అణచివేయబడెను.

విజయ సంరంభం

ఆయుధోత్పత్తి ఆవశ్యకత

ఆత్మరక్షణ చాలదు శత్రుసంహారం కావాలి

హాలిఫాక్సుప్రభువు ప్రసంగం

న్యూయార్కు, అక్టోబరు 7:—

అమెరికాలో సేవలు రిపబ్లికుక్లబ్బువారు న్యూయార్కునగరంలో నేటిరాత్రి అమెరికాలోని బ్రిటిషురాయబారియగు హాలిఫాక్సుప్రభువుయొక్క గౌరవార్థ మేర్పడిన విందుసందర్భములో హాలిఫాక్సుప్రభు విట్లు చెప్పెను.

మనమింతవరకును ఆత్మరక్షణ కొరకు మాత్రమే పోరాడియున్నాము. ఇకముందు శత్రువును సంహరించుటకు పూనుకోవలెను. ఫ్రాన్సు ఓడిపోయినతర్వాత ఇంగ్లండు నిల్వగలదా అనే పరీక్షలో మనము నిలువబడినాము. ఇప్పుడు విజయము కొరకై శత్రువుపైధ్వజమెత్తినాము. కనుక మనశత్రువుతో సమానమైన ఆయుధబలం మనం సమకూర్చుకుంటేనే తప్ప శత్రుసంహారం పూర్తిచేయ జాలము. కనుక అమెరికాలోను ఇంగ్లాండులోను ఆయుధోత్పత్తి హెచ్చాలి. ఇదివరలో మనకు గల ఆయుధోత్పత్తి శక్తిని హెచ్చించాలి. రష్యాలో సాగుతున్న యుద్ధమువల్ల మరింత ఎక్కువ ఉత్పత్తి చేసి సప్లయి చేయవలసివస్తోంది.

ఇంగ్లండులో బ్లిమవుతు రేవుపట్టణాన్ని చూచాను. మార్కెట్టు యావత్తూ ధ్వంసమై ఉన్నది. కాని, ఫ్యాక్టరీల పనివాళు నవ్వుతూ పనిపాటలు చేసుకుంటూనే ఉన్నారు.

అమెరికాలో ఇండియా ప్రచారము

సత్యాసత్య విచక్షణ

శ్రీమతి కమలాదేవి ఛటోపాధ్యాయి ఉపన్యాసం

బొంబాయి, అక్టోబర్ 7:—

శ్రీమతి కమలాదేవిఛటోపాధ్యాయిగారు అమెరికా సంయుక్తరాష్ట్రాలు మొదలైన దేశాలలో సంచారంచేసి యిటీవలనే యిండియాకువచ్చారు. నేడు యిక్కడ విద్యార్థుల సభలో యీమె యీలాగు చెప్పారు.

"అమెరికాలో ఇండియాను గురించి జరుగుతూవున్న ప్రచారమునకు సంబంధించిన వార్తలన్నిటిని అమెరికావారు నమ్మరాదంలేదు. వాటిలోనేవి నిజమైనవో యేవి అసత్యమైనవో వారు తెలుసుకుంటున్నారు. ఇండియాలోని నాయకులను అరెస్టుచేయడం మొదలైన విషయాలను గురించి అమెరికాప్రజలు వాషింగ్టనునగరంలోని బ్రిటిషు రాయబారి కార్యాలయం వారిని చాలా ప్రశ్నలడుగుతున్నారు. ఈ ప్రశ్నలకు యీ కార్యాలయంవారు నిర్ధారణగా జవాబులు చెప్పడంలేదు. "రాజకీయ ఖైదీలను చాలా గౌరవంగానేచూస్తున్నారు" అని వకరు చెప్పారు. "పండిత జవహరూలాలు నెహ్రూగారి నెందుకు అరెస్టుచేశారు" అని అడిగితే" నెహ్రూగారు మనకు జయిలులో వున్నప్పుడు నక మిక్కిలి గొప్పగ్రంథమును వ్రాశారు. ఈసారి యింకా గొప్ప గ్రంథమును వ్రాస్తారనుకుంటాను" అని సుప్రసిద్ధుడైన వక ఇంగ్లీషుపత్రికాధిపతి జవాబు చెప్పాడు.

అంతరించిపోతూవున్న పాత ప్రపంచపద్ధతికి యిప్పటికీ అమెరికా ప్రధానాశ్రయంగానే వుంది. దీనిని నిలువబెట్టుటకు అధికమైన పనుకుబడి కలవారందరు యేకీభవించి కడపటిసారి మిక్కిలి గట్టిప్రయత్నమును చేస్తున్నారు. కాని అమెరికాలో యువజన సంఘాలు యిందుకు ప్రతికూలంగావున్నాయి. అమెరికాలో మొత్తం జనసంఖ్యలో 100 కి 88 వంతుల ప్రజలకు సుఖజీవనం జరగడంలేదు. వీరందరు ఏలాగో కాలంగడుపుతున్నారు. కోటిమంది నిరుద్యోగులుగావున్నారు. మరి పెక్కు వేలమంది కేవలం నిరాధారస్థితిలో వుండి దేశదిమ్మరులుగావున్నారు. పాతకాలంలో ముఖ్యమైనవిగా భావించబడినవన్నీ యిప్పుడు మనకళ్లయెదుట నశించి పోతున్నాయి. అమెరికా ఆసియాఖండాలవారి సమయంలో మార్గదర్శకులు కావలెను. ఆసియాఖండంవారే మార్గదర్శకులవుతారుగాని అమెరికాఖండంవారు మార్గదర్శకులుకారు." (అ. ప్రె.)

సత్యమూర్తిగారు మహాత్మునితో మాట్లాడుట

వార్ధా, అక్టోబరు 6:—

యీనెల 10, 11 తేదీలలో ఎస్. సత్యమూర్తిగారు గాంధిమహాత్మునితోను, రాజేంద్రప్రసాదుగారితోను రాజకీయ అవష్టంభనమును తొలగించడమును గురించి మాట్లాడుతారని తెలిసింది. (అ. ప్రె.)

★ వ్యాఖ్యలు - విమర్శలు ★

ఒకసేరంచేసి కొన్నాళ్లు జెయిలులో శిక్ష అనుభవించి విడుదలైవచ్చిన వానిని చూస్తే సర్వసామాన్యంగా అసహ్యించుకుంటాము. అటువంటి వాణ్ణి చాలా అనుమానిస్తాము. నవుకరీ యివ్వడానికి జంకుతాము.

* * *

మద్రాసు గవర్నరుగారు నిన్న సాయంకాలము ఉపన్యసిస్తూ ఒకవిషయం చెప్పారు:

"ఇంగ్లండులో ఉన్నప్పుడు నాకున్న, నాకుటుంబములోని వాళ్లకున్ను మైనరు ఖైదీలను బానచేసి వృద్ధిలోనికి తీసికొనిరావడం అంటే చాలా కుతూహలంగా ఉండేది. ఒక యువకుడు ఖైదునుండి విడుదలచేయబడిన పిమ్మట, మాపద్దనేవానికి నౌకరీయిచ్చినాము. అతడు చాలా నమ్మకంగా న్యాయంగా మాపద్ద పనిచేస్తూ ఉండేవాడు. యుద్ధం ఆరంభమైన తర్వాత పటాలంలో చేరాడు. ఇప్పుడు సార్జెంటు హోదాలో ఉన్నాడు. రెండునెలల క్రిందట ఇతని ప్రశస్తమైన ప్రవర్తనకు ఒకపతకమునుకూడా ఇచ్చారు."

* * *

పతితుడైన వాణ్ణి, పవిత్రుణ్ణి చెయ్యడమే సంఘక్షేమం కోరే పెద్దలందరియొక్క సంకల్పంగా ఉండాలి. పాపంచేసినవానికి నరకంలో యమబాధలు తప్పనన్నట్లుగా, నేరం చేసిన వాడికి జెయిలులో శిక్షలు విధించాలి అనేది చాలా దురభిప్రాయం. గురువు వద్ద శిక్షణపొందవలసిన అజ్ఞానం తొలగి జ్ఞానం ఎట్లా ఏర్పడుతున్నదో అట్లానే జెయిలులో శిక్షపొందుటవల్ల నేరస్థుడైన వానికి కొంత పశ్చాత్తాపం కలిగి సద్బుద్ధి ఏర్పడాలి. కాబట్టి జైళ్లు పాఠశాలల ఆనేది చిత్తసంస్కరణశాలలుగా ఉండాలి.

* * *

మద్రాసు రాష్ట్రంలోని విముక్తఖైదీల సహాయసంఘముయొక్క వార్షిక సమావేశం నిన్న గవర్నమెంటు హౌసులో జరిగింది. ఆసంఘానికి ప్రజాప్రముఖుల సహాయం ఎక్కువగా కావాలి అని అధ్యక్షుడైన సర్ బార్జిబోగ్‌గారు సభలో చెప్పారు. గత సంవత్సరం యీసంఘంవల్ల 3,012మంది విడుదలఖైదీలు సహాయం పొందియున్నారు.

విడుదలయిన ఖయిదీలకు ఏవైనా నవుకరీలు జీవనోపాధులు యీసంఘంవారు చూపిస్తుంటారు. ఇటువంటిఖయిదీలను పరీక్షార్థంగా కొన్నిచోట్ల పనిపాటలు చేయించి, నమ్మకమైన మనిషి యని సర్టిఫికెట్లు కూడా యిస్తారు. కనుక యిటువంటివాళ్లకు నవుకరీలను యిచ్చుటకు సంఘక్షేమంకోరే పెద్ద మనుష్యులు తోడ్పడాలి అని బోగ్‌గారు విజ్ఞాపన చేసారు.

* * *

గవర్నరుగారు కూడా, యీవిషయమై యీ విధంగా అన్నారు:—

"జెయిళ్లలోంచి విడుదలైనవారిలో అస్తులైనవాళ్ళను పటాలంలో చేర్పించడానికి ఆయా జిల్లాలలోని ఈ సంఘసేవకులు ప్రయత్నించాలి. మెట్టపటాలంలోగాని, నౌకాదళంలోగాని, విమానదళంలోగాని చేర్చినట్లే వాళ్లసుణాలు చాలావరకు బానపడి యీ యుద్ధసమయంలో దేశానికి చాలా అక్కరకు వస్తారు".

* * *

ఇప్పటంటే, యుద్ధంమూలంగా పటాలంలోకి మనుష్యులు కావలసివచ్చారు. గనుక, విడుదలైన ఖైదీలను సాధ్యమైనంతవరకు పటాలంలో చేర్పించండి అన్నారు, గవర్నరుగారు. కాని, ఎల్లకాలం ఈ యుద్ధం ఉండేదికాదు. ఇటువంటి నవుకరీలు యెల్లకాలం వాళ్లకు చూపించనూ లేము. కనుక జెయిలులో శిక్షపొందే కాలంలోనే ఖైదీలకు ఏదైనా స్వతంత్రజీవనోపాధికి తగిన చేతిపనిని నేర్పాలి—చదువురానివాళ్లకు వ్రాయనచదువును నేర్పాలి.

* * *

జెయిళ్లలో రాట్నాలుత్రిప్పడం నేర్పితే రెండుమూడు నెలలలోనే బాగా సాధికమవుతుంది. ఇంకా ఎక్కువగదువుశిక్ష విధింపబడివుంటే మర్దంమీద నేత నేయడం కూడా నేర్పవచ్చు. ఇది సులభంగా ప్రతివానికీ, స్త్రీకి పురుషునకూ, బాలురకు, వృద్ధులకూ నేర్పదగిన స్వతంత్రవృత్తి—బుద్ధి నిలకడగా ఉంచి, దానిని మంచిత్రోవలోకి తీసికొనిరాగల ప్రభావం, ఈ సూత్రయజ్ఞంలో ఉంది. ఈ ధర్మసూత్రాన్ని పరాక్రమవాదు గ్రహిస్తే జెయిళ్లూ బాగుపడతాయి. ఖైదీలూ బాగుపడతారు.

* * *

త్యాగరాజులవారి కృతులన్నీ తెనుగు భాషలో ఉన్నవనిన్నీ, అరవవాళ్లు యీ తెనుగు కృతులనే పాడుతూ ఉండేయెడల, అరవవాళ్లకు స్వభాషలో కృతులను రచించాలనేశ్రద్ధాసక్తి నశించిపోతుందనిన్నీ సిద్ధాంతీకరించారు. అరవగాయకులైన అరవపండితులు అరవంలో ప్రశస్తమైనకృతులను రచించవలసినదని కోరుతూ, అటువంటి కృషిని ప్రోత్సహించడానికి రాజాసర్ అన్నామలై చెట్టిగారు ప్రత్యేకంగా ఆపనికోసం వినియోగించవలెనని నిర్ణయించి 10 వేల రూపాయలు అన్నామలై విశ్వవిద్యాలయానికి విరాళంగా యిచ్చారు.

* * *

మద్రాసులో త్యాగరాజులవారిని ఆరాధించుటకోసం ఏర్పడిన శ్రీ త్యాగబ్రహ్మ మహోత్సవ సభకుకూడా ఈ రాజా సర్ అన్నామలై చెట్టిగారే మొన్న ఒకవెయ్యి రూపాయలు విరాళంగా యిచ్చారు.

"అరయనీ శంతన పుత్రుపై విదురుపై నక్రూరుపై...పరమనీగల్గు భీష్మక్రియాపారసము నాపై కొంత రానిమ్ము అన్నటుగా అన్నామలై చెట్టిగారు కొంత కటాక్షం, కొంత అభిమానం త్యాగబ్రహ్మగారి శిష్యులమీద కూడా చూపించారు.

కాబట్టి అన్నామలై చెట్టిగారికి తెనుగు త్యాగయ్యగారి కృతులమీద ద్వేషంపుట్టలేదు. కనుక తెనుగు కృతులను నిషేధించి నక్కరలేకుండానే అరవ కీర్తనలను తయారు చెయ్యవచ్చు.

* * *

అయినా, మొన్న యీ త్యాగబ్రహ్మ మహోత్సవసభలో ఉపన్యసించినప్పుడు శ్రీ కొంతి రామమూర్తి ఐ.సి.ఎస్. గారు చెప్పినట్లుగా రొక్కం అడ్వాన్సుయిచ్చి అడ్డరు యిస్తే తయారవుతాయా తన్మయం కలుగజేసే కృతులుగాని, కీర్తనలుగాని?

మాస్కోను చుట్టివేయుటకు జర్మను యత్నము

ఉత్తర దక్షిణములనుండి తీవ్రమైన పోటు జరుగుచున్నది

లెనిన్‌గ్రాడు రంగమున జర్మనుపటాలం నాశనమైనది

మధ్య, దక్షిణరంగములలో భీకరయుద్ధము

లండను, అక్టోబరు 6:—

లెనిన్‌గ్రాడు దక్షిణముమొదలు క్రిమియావరకు 1200 మైళ్లు విస్తారరంగమున చాలా గొప్ప జర్మనుపోటు ఉద్ధృతంగా జరుగుచున్నట్లు తెలిసినది. బహుశా దీనినిగురించే ఇటీవలి ఉపన్యాసంలో హిట్లరు ప్రస్తావించినది.

దక్షిణపోటు ఖార్కోవుపై తీవ్రతరంగా సాగుచున్నది.

ఉత్తరపుపోటు వాల్డాయికొండలకు దక్షిణమునుండి చొరబడి ముందుకు పోవుటకు జరుగుచున్నది. ఈ చర్యలగురించి సోవియటు ప్రకటనగాని, జర్మను ప్రకటనగాని ఏమీ చెప్పుటలేదు.

క్రిమియాప్రాంతమున జర్మనులు మార్పలు బుడెనీసేనల బృందులుదాడుల నెదుర్కొంటున్నారు. సోవియటుసేనలు ఉత్తరమునుండి జరుపుచున్నదాడులు జర్మనుల ప్రక్కభాగమునకు ఉపద్రవము కలిగించుచున్నందున, తమరాకపోకలు స్వేచ్ఛగానుండుటకై జర్మనులు రెండువైపుల పోరాడుచున్నారు. కాబట్టి, క్రిమియాప్రాంతమున జర్మనులపరిస్థితి విషమం కావచ్చును.

లండనుకు వచ్చిన భోగట్టాబట్టి, రష్యాపై జర్మనుపోటు లెనిన్‌గ్రాడువద్ద తప్పతెక్కిన రంగమంతటా చాలా పెద్దయెత్తున జరుపబడుచున్నట్లు తెలిసినది. ముఖ్యయత్నము మధ్యరంగములో జరుగుచున్నట్లున్నది. అక్కడ మాస్కోవైపుగా ఉత్తర, దక్షిణములనుండి పోటు యెక్కువగుచున్నది.

ప్రతిచోట జర్మనులను రష్యనులు మొండిగా ప్రతిఘటిస్తున్నారు. కాని జర్మనులు కొంచెం ముందుకు సాగుచున్నారు. జర్మనుదాడి చాలా గొప్పగా జరుగుచున్నదనిన్ని, హిట్లరు ప్రసంగంలో చెప్పినది ఇదేననిన్ని అనుకొంటున్నారు.

లెనినుగ్రాడువద్ద భీషణయుద్ధము

లండను, అక్టోబరు 6:—

లెనినుగ్రాడు రంగమున సంఘటనల గురించి అధికార సోవియటు వార్తా సంఘమునకు ఒక విలేఖరి ఇట్లు తంతి నంపెను:—

"లెనిన్‌గ్రాడు ప్రాంతమున భీకరయుద్ధము జరుగుచున్నది. మూడునెలల యుద్ధంలో ఒక విమానజట్టు 324 జర్మను విమానములను నగరసమీపమున కూల్చివేసినది. ఒక పెద్ద కొండగుట్టమీద రక్షణస్థావరములను ఏర్పరుచుకొన్న జర్మను యస్. యస్. పటాలమును ఇటీవల ఒకరాత్రి షోరాటములో సోవియటు కంపెనీ పూర్తిగా ఓడించినది జర్మనుల నెనకనుండి రష్యనులు కొండమిట్టపైకెక్కి వచ్చి జర్మనులు చిందరవందరగా పారిపోయిరి. 100 మందికిపైగా జర్మనులు హతులైరి. 200 మంది గాయపడియుండిరి. అందులో 56 మంది ఐరన్‌క్రాసు బహూకృతి పొందినవారు."

తీవ్రవిమానదాడులు

స్టాకహోం, అక్టోబరు 6:—

సోవియటుపై కొత్త జర్మను దాడి ప్రారంభించకముందు జర్మనులు అతితీవ్రమైన విమానదాడులు జరిపిరని బెర్లిను లోని స్వీడిషు పత్రికా విలేఖరులు గట్టిగా చెప్పుచున్నారు. ఈ విమాన దాడులవల్ల సోవియటు సైన్యం వెనుకరాకపోకమార్గములు పూర్తిగా తారుమారైనవని అంటున్నారు.

హిట్లరు ప్రస్తావించిన గొప్పపోటు మాస్కోను చుట్టివేయుటకు ఉద్దేశింపబడినదని అనుకొనుచున్నారు. అది జరిగినా జరగకపోయినా, శీతకాలమున స్థిరావాసములు ఏర్పరచుకొనుటకు ముందు జర్మనులు వాల్గానదికి చేరనుద్దేశించినట్లు తెలుస్తున్నది అని నిహెటరుపత్రిక బర్లిను విలేఖరి తెలుపుచున్నాడు.

మాస్కో యే జర్మను పోటుయొక్క లక్ష్యమని డాగ్‌బ్లాడెటు పత్రిక విలేఖరి కూడ తెలుపుచున్నాడు.

ఖార్కోవువైపున, క్రిమియాలోగూడ జర్మను దండయాత్ర గట్టిగా సాగుచున్నదని అతడు చెప్పినాడు.

పెరికోపువద్ద సోవియటు ప్రథమరక్షణ శ్రేణిని చొచ్చుకొని పోయినట్లయితే, క్రిమియాద్వారము సగంపైగా తెరుచుకొన్నట్లే యని బర్లిసులో భావిస్తున్నారని అతడు తెలిపినాడు.

ఫిన్నులు రష్యనురాజ్యంలోకి చొరలేదు

చిన్న గ్రామాలలో కూడ ఉన్న లెనిన్, స్టాలిన్ బొమ్మలు తప్పతెక్కినదంతా సోవియటు చాటుమాటు సైనికులు పాడు చేసినారని జర్మన్ యుద్ధ విలేఖరులు తెలుపుచున్నారు.

ఫిన్నిషు సైనికులు రష్యారాజ్యంలోనికి చొరబడలేదు. డోర్పాటుసంధిలో తూర్పు కరేలియా ఫిన్నిషు పత్రికలు తెలుపుచున్నవి. ఆప్రాంతం సూచనలలో ఫిన్నిషుభాష నేర్పుటకల్లను, సుర్తుపలకలు 2 భాషలలో వ్రాయుటవల్లను ఆప్రాంతం ఫిన్నిషురాజ్యమని రష్యనులు అంగీకరించుచున్నారని ఆపత్రిక వ్రాసినవి:

ఇవాళ క్రొత్తసంగతి ఏమీ చెప్పుటలేదు. కాని, పెద్దపోటు జరుగుచున్నదని హిట్లరు చెప్పిన గ్రువపరచునట్లుగ అనధికార వార్తలు వచ్చినవి. స్టాకహోం మొదలగు తటస్థ కేంద్రములనుండి వచ్చుచున్న ఈవార్తలు జర్మను ప్రచారవాసన బాగా కలిగియున్నవి. ఏదో పెద్ద సంగతులు జరుగుచున్నవి, ఫలవంతమగుచున్నవి, అని ఈవార్తలు తెలుపుచున్నవి. వీటిని తెలిసిన స్వతంత్ర పరిశీలకులు చెప్పిన అభిప్రాయంగా బర్లిను పత్రికలు తర్వాత ప్రకటిస్తాయిని స్పష్టంగా ఒక లక్షణం ఉంచుకొను వ్యవహరించుచున్నట్లు జర్మనులు చెప్పుటలేదు. వారి తెలిపిన తేది స్పష్టమైన పద్ధతిగా నడుపుచున్నట్లు రుజువుచేయుట లేదు. బహుశా, వారు పూర్వం చెప్పిన అబద్ధం మాటల ఫలితమునకు జంకుచున్నారు. పూర్వం మాస్కోరస్తా తెరుచుకొన్నది, సోవియటుసేనలు చిందరవందర అయిన మూకవలెనున్నవని చెప్పియుండిరి. ఇవి జర్మనుల ధైర్యం నిలబెట్టడానికిన్ని, రష్యనుల ధృతి చెడగొట్టడానికిన్ని ఉద్దేశింపబడియుండవచ్చును. కాని, జర్మనులకు అన్ని వ్యవహారములు బాగా సాగుచుండగా అధికారప్రకటనలు కొంత నమ్మకంగా ఉండినవి. కాని ఈ బిడ్డూరపు మాటలవల్ల అధికారప్రకటనలందుకూడ నమ్మకం పోయింది. అందువల్ల, ఇప్పుడు వచ్చిన అనధికార వార్తలను సంకోచంతోనే అంగీకరించడమవుతుంది. వీటినిబట్టి, దక్షిణాగ్రమునందును, ఖార్కోవువైపునను తీవ్రమైన యుద్ధము ఇంకా జరుగుచున్నా, మధ్యరంగమున మరల జర్మనుపోటు జరుగుచున్నట్లు తేలుచున్నది. మాస్కోను చుట్టివేయుటకు తక్కువగా జర్మనులు తమలక్ష్యము నుంచుకొనలేదని తటస్థులంటున్నారు. హిట్లరు గూఢంగా సూచన చేసిన దానికి, మధ్యరంగమున విరామమునందు సన్నాహములు ఎక్కువజేసుకొన్నదానికి, ఇటీవల ఉత్తర దక్షిణమున చర్యలకు ఇది సరిపోయింది. శీతకాలంలో పల పెద్దవిజయం పొందుటకు జర్మనులు యత్నిస్తున్నారు. సోవియటు యూనియను హృదయమైన మాస్కోపై ఉద్దేశించి మధ్యరంగమున ముఖ్యపోటుజరుగుచున్నది. కాని వారికి ఎంతో దీరికిగూడ అంతేకదా ఇటీవలి విరామమును జర్మను తమబలమును హెచ్చు చేసుకొనుటకు వినియోగించినట్లయితే, ఆవిరామమునే మార్పలు టిమెషెంకో తన రక్షణ చర్యలకు పరిపూర్ణమొనరించుకొని యుండగలడు.

రష్యను యుద్ధము త్వరలో ముగియదట

గత శుక్రవారంనాడు హిట్లరుచేసిన ఉపన్యాసముబట్టి రష్యాయుద్ధం త్వరలో ముగియగలదని జర్మనులు అనుకొనుచుండిరి. కాని డా॥ గోబెల్సు వేరేవిధంగా అనుకొనుచున్నట్లున్నది. అకారణంగా ఆశాపూరితంగా నుండగూడదని జర్మను పత్రికలు హెచ్చరిక చేస్తున్నవి. తూర్పు యుద్ధము హిట్లరుకు, ప్రతిజర్మనువానికీకూడా గొప్ప భారంగా నుండగలదని ఒక న్యూయిన్ పత్రిక తెలుపుచున్నది. కాని, రష్యాపైమనంకత్తి దూయవలసినట్లుచేసిన అమెరికా, ఇంగ్లాండులపై మనప్రయత్నము జరుగవలెను, అని ఆపత్రిక హెచ్చరించినది.

వార్తలు దాచిపెట్టుటకు కారణము

లండను, అక్టోబర్ 4:—

శీతకాలంలోపుగ యావత్తు రష్యనుసైన్యమును మళ్లీ కదలనీలేకుండా ఓడించుటకు జర్మనులు కొత్తపోటుకు సన్నాహము జేస్తున్నారు. అందువల్ల, ఇప్పుడు యుద్ధక్షేత్రమునుండి, జర్మనులు ఏమివార్తలు రానీయకుండా దాచి యుంచుచున్నారు, అని జర్మనుపరిహద్దున నున్న పైమ్సుపత్రిక ప్రత్యేకవిలేఖరి తెలుపుచున్నాడు.

వాల్గానది, కాస్పియను సముద్రమువైపు నుండి మేకుపంటిపోటునకు జర్మనులు సన్నాహ మొనరించుచున్నట్లున్నది.

ఈవిధంగా కలిగే త్వరితవిజయమువల్ల బాకూ నూనె ప్రాంతములపైన, ఇరానుద్వారా ఏర్పడిన రష్యన్ సరఫరా మార్గముపైన దండెత్తడానికి స్థావర మేర్పడునని వారిఆశ.

ఇది జరుగుచుండుకాలమున లెనిన్‌గ్రాడును పట్టుకొనగలిగితే, మాస్కోపై బాల్టికు ద్వారా కొత్తసేనలను పంపవీలగును.

దీనిని ఆపుటకు మార్పలు టిమెషెంకో మధ్యరంగమున దాడులు సాగిస్తున్నాడు. లెనిన్‌గ్రాడుపై జర్మనులు ఒత్తిడిని సడలించునట్లుచేస్తున్నాడు. కాలుగానుండిఓరెల్, కుర్కు, ఖార్కావు, మరియు పోలువరకు నుండుశీతకాలప్రథమశ్రేణిరష్యనులకు మంచి అనుకూలము. కాని కాకసస, కాస్పియన్ సముద్రం, స్టాలిన్‌గ్రాడు, వాల్గా నదీ ముఖమున అస్ట్రిఖానులో రాకపోకలు ఆగిపోకుండా ఉంచుకొనడం చాలా ముఖ్యము.

లండనుకు వచ్చిన వార్తలు

లండన్, అక్టోబర్ 6:—

ఇప్పుడు రష్యాలో జరుగుచున్న యుద్ధచర్యల వివరములు లండన్‌కు తెలియలేదు. ఎక్కడైన జర్మన్ పోటు తీవ్రతరంగానుంటే అది మధ్యరంగమున మార్పల్ టిమెషెంకో సేనలపై జరుగుచున్నది. అక్కడ జర్మనుల లక్ష్యము మాస్కో, స్మాలెంస్కుచుట్టు స్వరక్షణకు జర్మను సేనలు నిలుచునట్లు చేసిన రష్యను సేనల వెనకవైపునకు జర్మనులు ఇప్పుడు ఉత్తరమునుండి పొడుచుకొని వచ్చుచున్నారు లెనిన్‌గ్రాడు స్మాలెంస్కుమధ్యన వాల్డాయి కొండలద్వారా చొరబడుటకు ఉత్తరపోటు జరుగుచున్నది.

దక్షిణపోటు స్మాలెంస్కుకు దక్షిణమున నున్న ఒక పట్టణమునుండి జరుగుచున్నది.

సోవియటు అధికార ప్రకటన

అక్టోబరు 5 రాత్రి అంతా మా సేనలు యావత్తు యుద్ధరంగమున శత్రువుతో పోరాడుచుండినవని సోవియటు మిట్ట మధ్యాహ్న ప్రకటన తెలిపినది. మధ్యరంగమున రష్యను విమానములు ఒకశత్రు పదాతిపటాలమును, 45 టాంకులను 19 విమానములను నాశనము చేసినవి.

నల్లసముద్రమున నౌకాదళ విమానములు రెండు శత్రుపదాతిపటాలములను చెదరగొట్టి, ఆరు టాంకులను, సైనికులుండిన 13 లారీలను, 5 పెద్దఫిరంగులను నాశనంచేసినవి. లెనిన్‌గ్రాడు రంగమున సెప్టెంబరుమాసములో ఒక రష్యను విమానజట్టు 96 జర్మన్ విమానములను నాశన మొనర్చినది, అని అనుబంధప్రకటన తెలిపినది.

నడిరాత్రి ప్రకటన ఇట్లు తెలిపినది:—

ఇవాళ పగులెల్లా యావత్తు యుద్ధరంగమున మా సేనలు శత్రువుతో మొండిగా పోరాడినవి. అక్టోబరు 4 న 63 శత్రువిమానములు నాశన మొనర్పబడినవి. అందులో 58 పోరాటములందును, 10 విమానాశ్రయములలోను నాశన మొనర్పబడినవి. మాకు 25 విమానములు నష్టమైనవి. బారెంట్సు సముద్రమున ఒక జర్మన్ రవాణానావ ముంచబడినది.

జర్మను అధికార ప్రకటన

జర్మను హైకమాండుప్రకటన ఇట్లు తెలిపినది:—

"తూర్పురంగమున నిన్న (ఆదివారం) జరిపినపోటుచర్యలలో కొత్త విజయములు కలిగినవి. లెనిన్‌గ్రాడుకు పడమటగా బలిష్ఠమైన సోవియటు సైన్యదళములు, క్రాస్‌స్టాటువద్ద శతఘ్నుల అగ్ని కురిపించుచూ సహాయపడుచుండగా, దిగడానికి యత్నించినవి. కాని అవి పూర్తిగా తరిమివేయబడినవి. లెనిన్‌గ్రాడును చుట్టివేసిన జర్మను సైన్యములలో నుండి చొచ్చుకొని వెళ్లుటకు యత్నించిన శత్రుసేనలు విఫలమైంది, అపారజననష్టం పొందినవి."

యుద్ధవిమర్శకుని వ్యాఖ్య

లండన్, అక్టోబర్ 6:—

"అనలిస్టు" రష్యాయుద్ధ వ్యవహారముల గురించి ఇట్లు వాఖ్యచేసెను:

మామూలుగా యావత్తు రంగమున తీవ్రమైన పోరాటం జరుగుచున్నదని తప్ప జర్మను ప్రకటనలుగాని, సోవియటు ప్రకటనలుగాని

యుద్ధఖైదీల మార్పు

ఈవాళ జరుగనుండుట

బ్రిటను జర్మను ప్రభుత్వాలు రేడియోద్వారా ఏర్పాట్లు ఒప్పుకొనెను

మొదటిజట్టులో దాదాపు 100 మంది మార్చబడెదరు

లండను, అక్టోబరు 6:—

యుద్ధఖైదీల మార్పువిషయమై బ్రిటను, జర్మను ప్రభుత్వాల మధ్య యీవాళ మధ్యాహ్నం రేడియోద్వారా జరిగిన సంభాషణబట్టి మంగళవారం అక్టోబరు 7 వ తేదీ ఉదయమున యుద్ధఖైదీల మార్పుకార్యం ప్రారంభించటానికి అంగీకరింపబడెను.

జర్మను అధికారంలో గల కలే రేడియోలో జర్మను ఖైదీలు గల ఆ సుపత్రి న్యూహేవన్‌నుండి రేపు బయల్దేరవచ్చునని తెలుపబడెను.

మొదటిజట్టులో సుమారు 100 మంది మార్చబడెదరు

మొదటిజట్టులో 100 మంది జర్మను ఖైదీలు 100 మంది బ్రిటిషు ఖైదీలకు మార్చబడెదరని జర్మను వైర్లెస్ దెలిపెను. మంగళవారం వేకువజామున బయల్దేరేందుకు రెండు రెడ్‌క్రాస్ నావలు సిద్ధంగా నున్నవి.

బి. బి. సి, బ్రాడ్‌కాస్టు

ఖైదీలతో రెండు ఆసుపత్రి నావలు రేపు ఉదయం 5-30 గంటలకు న్యూహెవన్‌లో బయల్దేరి ఉదయం 10-30 గంటలకు (గ్రీన్‌విచ్‌గంట) డిప్పీరేవు చేరగలవని బ్రిటిషు ప్రభుత్వము, జర్మను ప్రభుత్వానికి సమాచారం తెలిపెను. సోమవారం రాత్రి 8 గంటల లోగా యీ ఏర్పాటుకు వ్యతిరేకంగా జర్మను ప్రభుత్వం యే సమాచారం గాని తెలుపకుండే యెడల, ప్రస్తుత ఏర్పాటు ప్రకారం రేపటి రోజున నావలు బయలుదేరునని కూడా వార్తలో చెప్పబడెను.

రేడియోద్వారా ఉభయ ప్రభుత్వాలమధ్య సంభాషణ

యుద్ధఖైదీల మార్పు విషయమై యీవాళ మధ్యాహ్నం బ్రిటను, జర్మను ప్రభుత్వాలమధ్య రేడియోద్వారా మాటలు జరిగెను.

కలే రేడియో మొదట ఇంగ్లాండును పిలిచి యుద్ధఖైదీల మార్పుగూర్చి ముఖ్య సమాచారం తెలుపనుద్దేశించినట్లు చెప్పెను. అందుకు బి. బి. సి. రేడియోలో జర్మను ప్రభుత్వం తెలిపిన మాటర్లమీద బ్రిటిషు ప్రభుత్వం బదులు చెప్పెను. యుద్ధఖైదీల మార్పు పని మొదలుపెట్టటానికి జర్మను ప్రభుత్వం సిద్ధంగా నున్నట్లును, యీ పని అక్టో 7 వ తేదీని ప్రారంభం కావచ్చుననియు దెలిపి ఖైదీలతో ఆసుపత్రి నావలు యే సమయమున బయల్దేర గలవని తెలిసికొన కోరెను. అందుకు బ్రిటిషు ప్రభుత్వం ప్రత్యుత్తర మొసగుతూ మొదట రేపు న్యూహేవను నుండి ఉద 5-30 గం. రెండు రెడ్‌క్రాస్ నావలు బయల్దేరి 10-30 గం. చేరునని నీ మ్మ అందు జర్మను ఖైదీలు వారికియుండవలసిన వైద్యపరివారంతో కలిసి దాదాపు 100 మంది యుంటారని తెలిపెను. తిరుగుప్రయాణంలో యీ నావలు, డిప్పీలో కాచుకొనియుండే బ్రిటిషు ఖైదీలను బుధవారం అక్టో 8 వ తేదీనాటికి న్యూహేవన్ రేవునకు చేర్చును. నావల ప్రయాణం పగటివేళయే జరిగేట్లు ఏర్పాటు చేయబడియున్నది. ఇదే ప్రకారం యీ నావలు మళ్లీ 9 వ తేదీని జర్మను స్త్రీలను పిల్లలను సుమారు 60 మందిని ఎక్కించుకొని వెళ్లి అక్కడనుండి బ్రిటిషు ఖైదీలను దెచ్చును. అనుకొన్నంత ఖైదీలందరు మార్చబడేవరకు యీనావలు యిదేప్రకారం వెళ్లి వచ్చే ఏర్పాట్లు చేయబడినట్లు బ్రిటిషు ప్రభుత్వము చెప్పెను.

సివిలియను ప్రవాసులను 18 యేండ్లలోపు 60 యేండ్లకు పైబడిన వారిని మార్చుకొనేందుకు బ్రిటిషు ప్రభుత్వం సిద్ధంగా నున్నట్లు కూడా తెలుపుతూ యీవిషయమై ఏర్పాట్లగూర్చి జర్మను ప్రభుత్వంతో సంభాషణలను అమెరికా ప్రభుత్వపు మధ్యవర్తిత్వం మూలాన సాగించటానికి యిష్టపడుచున్నట్లు కూడా తెలుపబడెను.

రేడియోద్వారాజరిగిన మాటలమూలమున కుదిరిన ఒడంబడిక అనుసరించి డినార్డు సెంటు జూలియన్ నావలు రేపుఉదయం ఖయిదీలతో బయలుదేరును. యుద్ధం మొదలైనప్పటినుండి బ్రిటను జర్మను ప్రభుత్వాలు ముఖాముఖీగామాట్లాడుకొనుట యీవాళమాత్రమే జరిగెను. జర్మను ఖయిదీలు రేపువెళ్లెదరు. బ్రిటిషు-ఖయిదీలు బుధవారంనాడు బ్రిటను చేర్తారు.

రష్యాకు ధనసహాయము

(౬)

కాంటర్బరీ ఆర్చిబిషపు విజ్ఞప్తి

బ్రిటిషు అమెరికను సహాయమునకు స్టాలిన్ కృతజ్ఞత

లండన్, అక్టోబర్ 6:—

కాంటర్బరీ డయసీసనుసభలో కాంటర్బరీ ఆర్చిబిషప్‌గారు ఉపన్యసిస్తూ రష్యాకు ధనసహాయము చేయవలసినదని విజ్ఞప్తిచేసిరి. వారు ఇట్లు చెప్పిరి:— "మన కొత్తమిత్రుని గురించి మనం గర్వించవచ్చును. గతంసంగతి మనం జ్ఞాపకం తెచ్చుకొంటే, ఈ మైత్రి విడ్డూరంగా కనిపించవచ్చును. రష్యను విప్లవంలో జరిగిన క్రూరచర్యలను, పీడనను మనం క్షమించుటలేదు. కాబట్టి, ఇంకా కొందరు ఆత్మకుల ఈ మైత్రి బాధాకరంగానే ఉంటున్నది. కాని, ఇటీవలి సంవత్సరాలలో రష్యాపాలకుల హృదయము పరివర్తనమైనట్లు సూచనలున్నవి. కొన్నిలక్షణములు గుర్తించబడినవి. సాధ్యమైనంతవరకు సర్దబడినవి. కాని, తేలవలసిన మహత్తరాంశములవల్ల మనము గతమును గురించిగాక, వర్తమాన, భవిష్యత్తులను గురించే ఆలోచించవలెను. రష్యాసైన్యానికిన్ని, సివిలియనులకున్ను అతి జరూరుగా (వైద్య, శస్త్రసామగ్రి అతిజరూరుగా అవసరమని మనకు తెలుస్తున్నది. బ్రిటిషు రెడ్‌క్రాసు, సెంటు జాన్సు సంఘములవారు ఈ అవసరము తీర్చుటకు పూనుకొన్నారు. అందుకుగాను 2,50,000 పౌనులు కావాలని విజ్ఞప్తి చేసినారు. మీరు మన దేశీయులందరు తమ శక్త్యానుసారం ఇవ్వవలసిందని నేను కోరుతున్నాను.

స్టాలిను కృతజ్ఞత

లండను, అక్టోబరు 6:—

రష్యాకు సహాయంగా ఏమీ జరగడంలేదని తెలియనివారు అంటున్నారు. కాని "అపార సరఫరాలు ఇచ్చినందుకు, స్టాలిన్ కృతజ్ఞత తెలిపెను. దానినిబట్టి బ్రిటిషు సహాయ మెంతో తెలియగలదని రాయిటరు రాజకీయ విలేఖరి తెలుపుచున్నాడు. వివరములు తెలుప వీలులేదు కాని ముడివస్తువుల సహాయము కూడా గొప్పగా జరిగినది. రాకపోకల చిక్కులకు లోబడి రబ్బరు, తగరము మున్నగు ముడివస్తువుల సరఫరా బాగా ప్రవహిస్తున్నది.

ఈసామగ్రి చేర్చుకొనుటలో సోవియటు ఏర్పాట్లు బాగాజరిగినవి. ఇరానుద్వారా రవాణాసాకర్యాలను బాగుచేస్తే ఇంకా సోవియట్ అవసరములు బాగా తీర్చవీలగును, బీవరుబ్రూకుప్రభువు, త్రి హారిమానుగార్లు స్టాలినుతో నేరుగా పరిచయంచేసుకొనడం గొప్పసంగతి.

బల్గేరియను పతాకను జర్మనులువాడుట

జర్మను, రుమేనియను యుద్ధనావలను, వర్తకనావలను మాటుపరచడానికి జర్మనులు బల్గేరియను జాతీయపతాకను వినియోగిస్తున్నారని నమ్మకమైనవార్తలు వచ్చినవి. బల్గేరియా తాటస్థ్యంవల్ల పొందేలాభాలు యథార్థంగా జర్మను సైన్యానికి వినియోగపడుచున్నవని రష్యను అధికారవార్తాసంఘం వ్యాఖ్య జేసినది.

బ్రిటిషు, అమెరికనుసహాయము అవసరము

లండన్, అక్టోబరు 6:—

మాస్కోలోని రాయిటరు ప్రత్యేక విలేఖరి ఇట్లు తెలుపుచున్నాడు:—

గత రెండువారాలనుండి, ముఖ్యంగా కీవు పతనం తర్వాత, పరిస్థితి అగమ్యగోచరంగా నున్నది. కాని ఇప్పుడు అతి ఉపద్రవంగా ఉండిన దక్షిణరంగ పరిస్థితి కొంత బాగుపడినది. అదుపులోనికి వచ్చినదని నిశ్చయంగా చెప్పవచ్చును. కీవు పతనానంతరము రష్యనులు అమిత కష్టస్థితిలోనుండిరి. జర్మనులు చెప్పినంత ఎక్కువగా గాకపోయినను, అపారజన వస్తునష్టంపొందిరి. కాని, రష్యనులు యిప్పుడు తమ దక్షిణ సేనలను తిరిగిచేర్చి బలపరచగలిగిరని నాకు నమ్మకంగా తెలిసినది. అందువల్ల క్రిమియావైపుగా పోవుచున్న జర్మనులు జయం పొందజాలకున్నారు. క్రిమియాలో స్థితి ఇప్పుడే ఆందోళన పడవలసినట్లుగాలేదు. పోల్టావాను పట్టుకొన్న తర్వాత భార్కావు సమీపించుటకు జర్మనుల యత్నం అడ్డగించబడినది.

మూడు రాజ్యాలసభ

మూడు రాజ్యాలసభలు రష్యనుసైన్యానికి చాలా ప్రోత్సాహంకలిగించినవి. బ్రిటను ముఖ్యంగా యునైటెడు స్టేట్సు తగినంత కృషిచేస్తే యునైటెడుస్టేట్సు తగినంతకృషి చేస్తే యుద్ధసామగ్రి ప్రవాహంగారాగలదన్న విశ్వాసంతో సైనికులు నున్నారు. యునైటెడు స్టేట్సులో ఏ కాకివాటులు, జర్మన్ పక్షంవారున్న సంగతిని, మతంసాకున రష్యాకు వ్యతిరేకంగా ప్రచారం జరుగుచున్న సంగతిని కొంచెపరచడం లేదు. కాని ఇప్పటికిని రష్యన్ సైన్యము, ముఖ్యంగా ప్రథమశ్రేణిలో, బాగాఆయుధములు కలిగియున్నది. టాంకులలో జర్మన్

తాటస్థ్యచట్టం సంస్కరణమా, రద్దా?

కాంగ్రెసు నాయకులతో అధ్యక్షుని సంప్రదింపులు

సవరణ యత్నమును భంగమొనర్చుటకు సెనెటర్లదీక్ష

న్యూయార్కు, అక్టోబరు 6:—

తాటస్థ్య చట్టమును సరిదిద్దుట గురించి వాషింగ్టనులో రేపు అధ్యక్షుడు రూజ్వెల్టుతో కార్డెలుహల్లు, ఉపాధ్యక్షుడైన హెన్రీవాలెస్, అయిదుగురు సెనేటర్లు, ఇద్దరు ప్రతినిధుల సభాసభ్యులు సంప్రదింతురని ప్రకటింపబడినది. సభకు ఆహ్వానింపబడిన సెనేటర్లు, అధికసంఖ్యాకనాయకుడుబార్క్లీ విదేశవ్యవహార కమిటీ ఛైర్మను కానల్లీమాజీ ఛైర్మను జార్జి, మైనారిటీ, నాయకుడు మెక్నారీ సహాయ నాయకుడు ఆస్టిన్, ప్రతినిధులసభా సభ్యులిద్దరు విదేశవ్యవహారకమిటీ ఛైర్మను సోల్‌బ్లూమున్నూ, కమిటీసభ్యుడు ఈటన్‌గార్లు.

ఈ చట్టమును రద్దుచేయవలెనా, లేక, వర్తకనావలకు సాయుధమొనర్ప వీలగునట్లు బహుశా వాటిని యుద్ధప్రాంతానికి పోనిచ్చునట్లును సవరింపవలెనా అనేవిషయమును నిర్ణయించుటకు ఈ సమావేశం తోడ్పడునని అధ్యక్షుడు సూచించెను.

ప్రయత్నమును భంగమొనర్చు యోచన

వాషింగటన్, అక్టోబరు 6:—

తాటస్థ్యచట్టముగురించి కాంగ్రెసునాయకులతో రేపు అధ్యక్షుడు చర్చ జేర్పాటు చేసెను. కాబట్టి మార్పు ఏమీ జరుగకుండునట్లు సెనేటులో "ఉపన్యాసకాలయాపన" జరుగునని మాట పుట్టింది. వర్తకనావలను సాయుధమొనర్చుటకు వీలు కలిగించుటకు మాత్రమే సవరణ చేయుటకు అధ్యక్షుడు నిర్ణయించెనని ప్రభుత్వబృందములలో తెలిపిరి. సెనేటరునై ప్రతికా విలేఖరులతో ఇట్లుచెప్పెను. "ఏమి జరుగబోతుందో నాకు తెలియదు. కాని ప్రెసిడెంటు విల్సను బిల్లుకు ఏమిజరిగింది నాకు తెలుసు. చరిత్ర మళ్లీ అదేవిధంగ జరుగును.

1917 లో వర్తకనావలు సాయుధమొనర్చుటకు ప్రెసిడెంటు విల్సను బిల్లు తెచ్చియుండెను. అప్పుడు 12 మంది సెనేటర్లు దీర్ఘ ఉపన్యాసములుచేసి, ఆబిల్లును మాడ్చివేసినారు. ఈపద్ధతికి ఫిలిబస్టరు అంటారు.

ఆవిధంగానే ఇప్పుడు 20 మంది సెనేటర్లు అనంతంగా ఉపన్యసిస్తూ, ఫిలిబస్టరుచేస్తే, తాటస్థ్యచట్టములో మార్పులను ఆలస్యమొనర్పవచ్చును లేదా ఓడించవచ్చును అని అంగీకరిస్తున్నారు.

అధికత్వతను బహిరంగంగా ఒప్పుకొనుచున్నారు. కాని ముడివస్తువులు నష్టమైనా రష్యన్ విమానోత్పత్తి సాగుచున్నది. అయినను, ఈ ముడివస్తువుల నష్టం త్వరలో చిక్కుగా నుండగలదు. జర్మన్ పదాతిదళమునకు వాటంతట అవి పనిచేయు ఆయుధములు, తుపాకులు హెచ్చుగానున్నవి. కాని ఇది జర్మనులకు అంత పూర్తి అనుకూలం కాదు.

లెనిన్‌గ్రాడు ఇప్పుడే పట్టువడదు

లెనిన్‌గ్రాడు ప్రాంతమున ఆపారసైన్యం కేంద్రీకరింపబడినా, ఆనగరమును ఇప్పుడే పట్టుకొనగల ఉపద్రవంలేదు. లెనిన్‌గ్రాడులో రాకపోకలు రైలురస్తామార్గమున జరుగుచున్నవి. లెనిన్‌గ్రాడులో ముఖ్యపరిశ్రమలకు సంబంధం దేశంలో యితర ప్రాంతాలో కొంత తెగిపోయినది. కాని అవి ఎన్నికష్టాలున్నా పనిచేస్తున్నవి. లెనిన్‌గ్రాడుకుగాని బాల్టికు యుద్ధనావలకుగాని తక్షణం ఉపద్రవంలేదు కాని జర్మనులు అకస్మాత్తుగా గొప్పవిజయం సాధిస్తే, లెనిన్‌గ్రాడురంగమున శీతకాలంలో సరఫరా చిక్కులతో పదిలక్షలసేనలను ఉంచవలసినసమస్య వారికి కలుగుతుంది. శీతకాలపు దుస్తులగురించి జర్మనులకు ఇప్పటికే చాలాచిక్కుగానున్నది. రష్యనులకు కావలసినన్ని శీతకాలపు దుస్తులున్నవి.

పరిశ్రమనష్టములు

రష్యనులకు ప్రమాదకరంగా కలిగిన పరిశ్రమనష్టములు క్రివాయిరోగ్, నిప్రోపెట్రోసుక్ ప్రాంతములలో కలిగినవి. అక్కడలో మౌలికము, ఉక్కు పరిశ్రమ లుండినవి. కాని, వాటికి బదులు యూరల్సులో యంత్రశాలల నిర్మాణాలు త్వరితంగా సాగుచున్నదని నాకు తెలిసినది. ఇది పూర్తి అగు లోపల బ్రిటిషు అమెరికను సహాయం అత్యవసరం. శీతకాలంలో కూడ గట్టి దెబ్బలు తగలవచ్చును. కాని ప్రస్తుతం దక్షిణమున, లెనిన్‌గ్రాడు రంగమున పరిస్థితి కొంచెం ఆశాపూరితంగా నున్నది.

వెండెలువిల్కీగారి అభిప్రాయము

న్యూయార్కు, అక్టోబరు 7:—

అమెరికాలోని నేమనలు రిపబ్లికు క్లబ్బువారు గతరాత్రి అమెరికాలోని బ్రిటిష్ రాయబారి యగు హాలిఫాక్సుప్రభువు గౌరవార్థం విందొసంగిరి. రిపబ్లికనుపార్టీ (అమెరికా ప్రభుత్వ ప్రతికూలపార్టీలో) ప్రముఖులగు వెండెలువిల్కీగారు ఉపన్యసిస్తూ ఇట్లు చెప్పిరి.

అమెరికా తాటస్థ్యచట్టము రద్దు కావలెను. వెంటనే రద్దు కావలెను, అంతర్జాతీయ వ్యవహార విషయములలో అమెరికా ప్రజల అభిప్రాయాలను అనుసరించడంకంటె, అమెరికాప్రజలకు, క్రొత్తపంథాను అమెరికాప్రభుత్వం చూపించాలి.

ఈ తాటస్థ్యచట్టం అమలులో ఉండేయెడల, దేశానికి అనర్థకం. ప్రపంచస్వాతంత్ర్యానికి అనర్థకం. కనుక యీ తాటస్థ్య చట్టమును రద్దుచేయించడంలో యీ రిపబ్లికను పార్టీ నాయకత్వం వహించాలి.

లండను టైమ్సువ్యాఖ్య

లండన్, అక్టోబరు 7:—

అమెరికా తాటస్థ్యచట్టము రద్దుచేయు విషయమై వేర్వేరు పార్టీల నాయకులతో రూజ్‌వెల్టుగారు సమావేశమై మాట్లాడదలంచియున్నారు. ఈ విషయమై యింగ్లాండులోని లండను టైమ్సు పత్రికయున్ను, డెయిలీ టెలిగ్రాఫ్ పత్రికయున్ను యీక్రిందిరీతిగా వ్రాయుచున్నది. అమెరికాకు యుద్ధంతో ప్రసక్తి లేకుండాచేయవలెనని సంకల్పించిన కొందరు ఆచట్టమును తియారుచేసారు తటస్థంగా వ్యవహరించవలసిన బాధ్యత అమెరికా ప్రెసిడెంటుకు లేక

ఆంధ్ర దేశ వార్తలు

కుప్పిలి

అక్టోబర్ 3:— విశాఖపట్నం జిల్లాలోని ఈ గ్రామములో కొన్ని సంవత్సరముల క్రితము గ్రామస్థులు ఒక గ్రంథాలయమును స్థాపించిరి. కాని స్థాపకులు ఆ గ్రంథాలయమును నిర్వహింపజాలనందున గ్రంథాలయమును పంచాయతీబోర్డువారి అధీనమొనర్చిరి. (ఒ. వి.)

తిరుపతి

అక్టోబరు 3:—విశాఖపట్టణం డాక్టర్ డి. వారిరావుగారు తనకొమార్తె సౌ॥ లీలావతిని, గుంటూరు రాయిబహదూర్ పత్రి వెంకట శ్రీనివాసరావుగారు బి. ఏ. బి. యల్. వారి కొమారుడగు చి॥ రామమోహన్‌రావు బి. యస్. సి. గారికియిచ్చి తిరుచానూరులో వివాహమును నిన్నటిరోజున జరిపిరి.

నేటిదినం సాయంకాలం 5 ఘంటలకు పైగా సుమారు $1\frac{1}{2}$ పరుసువర్షం పరిసినది.

గరజాల

అక్టోబరు 3:—శ్రీ పల్నాడు ఖద్దరు ఉత్పత్తి సహకార విక్రయసంఘముయొక్క ప్రారంభోత్సవమును శ్రీ యుత దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారు జరిపిరి. వారు ప్రారంభించుచు మహాత్మా గాంధీగారికి ప్రియతమమైనటువంటి ఖద్దరు ఉత్పత్తి సంఘమును వారిజన్మదినమైన ఆ రోజు ప్రారంభించుటకు తామెంతయు సంతసించుచున్నామని మడుపు చుదానికిగల ప్రాముఖ్యతనుగురించి కొద్దినేపు మాట్లాడి ముగించిరి. తరువాత కొన్ని ముఖ్యమైన తీర్మానములు జేసి సభను ముగించిరి. (స్వ. వి.)

బందరు

అక్టోబరు 1:—నిన్నటిరోజు బందరుపురమునందు, శ్రీ మన్మధ్వజయంతి మహోత్సవము, అతివైభవముతో జరుపబడెను. శ్రీ మదవధాని శిరోమణి కాశీకృష్ణాచార్యులవారు శ్రీ మన్మధ్వాచార్యులవారి జీవితాంశములనుగురించి ఉపన్యసించిరి.

సాంగవేద పాఠశాల

శ్రీ సాంగవేద పాఠశాలయందు నిన్న కీర్తిశేషులగు శ్రీ నాదెళ్ల పురుషోత్తమ కవిగారి ఛాయాపటమును, శ్రీ వావిలాల శివావధానులుగారు బహిర్గతమొనర్చిరి.

కవితాసభ

నిన్న సాయంకాలము శ్రీ అవధాని శిరోమణి కాశీ కృష్ణాచార్యులవారి అధ్యక్షతక్రింద, సాంగవేదపాఠశాలలో కవితాసభ జరిగెను. చాల కవులు తమ కావ్యరచనలను వినిపించిరి. (స్వ. వి.)

ఉప్పాడ

చేనేతపనివారల సహకార విక్రయసంఘసభ

అక్టోబరు 3:—

ఉప్పాడ చేనేతపనివారల సహకార విక్రయసంఘ మహాజనసభ సెప్టెంబరు 28 మధ్యాన్నము 2 గం॥లకు సంఘము ఆఫీసులో శ్రీ అల్లాడ ముత్యంగారి అధ్యక్షతన జయప్రదముగా జరిగినది. ప్రస్తుత నూలుధరలనుగూర్చియు పారిశ్రామికులకు సంబంధించిన యితర విషయములనుగూర్చియు చర్చజరిగినది. శ్రీ దుబాకుల పాపారావుగారు శ్రీ కాలెపు బుచ్చిరాజుగారు మరికొందరు మాట్లాడిన పిదప నిరుద్యోగులైన చేనేతపరివారలకొరకు రిలీఫువర్కును ముఖ్యకేంద్రములలో నిర్మించవలెననియు, నూలుధరల కంట్రోలు యేర్పరుపవలెననియు, స్పిన్నింగుమిల్లును సహకార పద్ధతులమీద స్థాపించి నూలుసప్లయి అగునటుల జేయవలెననియు, మున్నగు తీర్మానములు గావింపబడెను. (ఒ. వి.)

రాజమహేంద్రవరము

అక్టోబరు 3:—శ॥ శే॥ ముదుంబై రామానుజాచారిగారి భార్య రంగనాయకమ్మగారు మూడువేల రూపాయలరిక్షిష్టరు తణఖాదస్తావేజును స్థానికనేషనల్ ఇండస్ట్రియల్ స్కూలువారికి దానపట్టాగా నిచ్చిరి.

స్థానిక వైశ్యసేవాసదనమువారు యీ మధ్య బానపాయిచేటలో స్థలమును సంపాదించిరి. సదనము బాలికలకు యిచ్చుట కూరలు, పండ్లు, పువ్వులు మొదలగు వ్యవసాయవృత్తులను, నూలువడుకుట, లీకిపింగు మొదలగు పరిశ్రమలను నేర్పుటకును ఏర్పాటుచేయబడినవి. దీని ప్రారంభోత్సవమును జిల్లా వ్యవసాయ శాఖాధికారియగు శ్రీ. యస్. సీతారాంపాత్రుడుగారు నిన్న జరిపిరి.

ఈ ఉత్సవమునకు శ్రీ చెన్నేటి సత్యనారాయణగారు అధ్యక్షత వహించిరి.

స్థానిక దివ్యజ్ఞానసమాజమువారు మొన్న రావుబహద్దరు ఆకన్నపాలరామారావుపంతులుగారి అధ్యక్షతక్రింద సమాజ మందిరములో సమావేశమై డాక్టరు అనిబెసంటుగారి జన్మదినోత్సవమును జరిపిరి. (స్వ. వి.)

బందరులో వేదశాస్త్ర పరిషత్తు

శాస్త్రజ్ఞానావశ్యకత

శ్రీ కాశీకృష్ణాచార్యులవారి అధ్యక్షోపన్యాసము

(స్వకీయవిలేఖరి)

బందరు, అక్టోబరు 4:—

నిన్న సాయంకాలము బందరు గొడుగుపేటలో శ్రీ రాళ్లబండి రామచంద్రయ్యగారిచేత పాహ్వానింపబడిన వేదశాస్త్ర పరిషత్తు సమావేశమాయెను. సుమారు 800 మంది సుప్రసిద్ధ ఘనపాఠీలు పండితులును దయచేసియుండిరి. శ్రీమదవధానిశిరోమణి కాశీకృష్ణాచార్యులవారు అధ్యక్షులుగా నెన్నుకొనబడిరి.

సభ ప్రారంభమగుటకు కొంతసేపటికి, శ్రీ రామచంద్రయ్యగారు, పరిషత్తుయొక్క ఆశయములనుగూర్చి ప్రసంగించిరి. అధ్యక్షులు శ్రీ కృష్ణాచార్యులవారు, వారి ఉపన్యాసమందు వేదశాస్త్రముల మహత్త్వమునుగురించియు, వేదముయొక్క స్వతఃప్రామాణ్యమును గురించియు, ఉపన్యసించిరి. కేవలం వేదముకన్న, శాస్త్రసహితమగు వేదమునకు వేదపాండిత్యమునకు గల ప్రాశస్త్యమును ప్రశంసించిరి. సాహిత్యము, శాస్త్రములు లేని వేదము సానబట్టని వజ్రమువంటిది. వేదములనుగురించి విజ్ఞానమును, తర్క వ్యాకరణాది శాస్త్రములచే సానబట్టినవనే గాని ప్రకాశింపదనిరి.

మహాతార్కికుడగు ఉదయనాచార్యులు, శ్రీ జగన్నాథక్షేత్రమునకు వెళ్లి స్వామిని సందర్శింపబోవగ, దేవస్థానములోని తులుపులు, యెంత ప్రయత్నించినను రాలేదనియు, అంతట ఉదయనాచార్యులు, జగన్నాథుని సంబోధించి "పరైః పరిభవే ప్రాప్తే, మదధీనా గతిస్తవ" ("నీకు శత్రువులవల్ల, (అనగా నాస్తికులవల్ల), పరాభవము కల్గినప్పుడు, అనగా, నాస్తికులు దేవుడులేడని వాదించినప్పుడు, నీగతి, నాచేతిలోనే ఉన్నది.) నేను నాతర్కము చేతనీవున్నావని సాధించి ఋజువు చేయనిది, నీకు బ్రదుకులేదు. అని పల్కగనే తలుపులు వీడిపోయెనని చెప్పిరి. శ్రీ ఆచార్యులవారు, వేదపండితులందరిని అభినందించుచు, సాహిత్యము, తర్కవేదాంతాదిశాస్త్రములను కూడ అభ్యసించి, మతసేవ చేయుడని ప్రార్థించిరి.

తరువాత, సుప్రసిద్ధ ఘనపాఠులను, బ్రహ్మశ్రీ॥ కడియాల పేరావధానులుగారు మున్నగువారు వేదఘోషనొనర్చిరి. శ్రీ ముదుంబై కృష్ణమాచార్యులవారు, శ్రీ కంభంపాటి రామమూర్తి శాస్త్రులవారు, శ్రీ బులుసు సూర్యనారాయణ శాస్త్రులవారు, పిమ్మట, ఉపన్యసించిరి.

సభానంతరము, శ్రీ రాళ్లబండి రామచంద్రయ్యగారు, పండితులను, ఘనపాఠులను బహూకరించిరి.

ఉత్తర సర్కారులమునిసిపలు కమీషనరుల సమావేశము

బెజవాడలో 10 వ తేదీ జరుగును

గుడివాడ, అక్టోబరు 5:—

విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, క్రిష్ణా, గుంటూరు జిల్లాల మునిసిపాలిటీ కమిషనర్ల కాన్ఫరెన్సు ఈనెల 10 వ తేదీన బెజవాడయందు స్థానిక సంస్థల డిప్యూటీ ఇన్‌స్పెక్టరుగారి అధ్యక్షత క్రింద జరుపబడును. ఈసమావేశమునందు మునిసిపలు సంఘము లన్నిటియందును ప్రజోపకరమగు పనులు ఒకేవిధముగ జరుపుటకుగాను పద్ధతు లన్వేషించుటకు ఆలోచనలు జరుపుదురని తెలియుచున్నది. (స్వ. వి.)

కోర్టు ధిక్కారనేరము

ముద్దాయికి రూ 5 జరిమానా

గుడివాడ, అక్టోబరు 5:—

గుడివాడజిల్లా మునసబుగారైన శ్రీ కొతా విశ్వనాథశాస్త్రిగారు అంగలూరుగ్రామస్థుడైన త్రిపురనేని లక్ష్మీపెరుమాళ్లుగారికి కోర్టు ధిక్కారనేరముక్రింద అయిదురూపాయిల జరిమానా విధించిరి.

లక్ష్మీపెరుమాళ్లుగారు తనపుసంబంధించిన దావా కోర్టువారియెదుట విచారణ వాయిదా పడియుండగా, జిల్లామునసబుగారి స్వంతచిరునామాకు దావాకు సంబంధించిన విషయములనుగూర్చి ఒకజాబు వ్రాసియుండెను. మునసబుగారు కోర్టులో లక్ష్మీపెరుమాళ్లుగారిని జాబువిషయమై అడుగగా తానే వ్రాసితినని అంగీకరించెను. అందుపై కోర్టుధిక్కారనేరము క్రింద రు 5/-లు జరిమానాను మునసబుగారు విధించిరి. (స్వ. వి.)

వ్యభిచారవృత్తిని నిర్మూలించుట

విజిలన్సు ఆసోసియేషనువారి కృషి

బందరులో

శ్రీమతి వి. టి. లక్ష్మిగారి ప్రచారం

(స్వకీయవిలేఖరి)

బందరు, అక్టోబర్ 4:—

మద్రాసు విజిలెన్సు అసోసియేషన్ వారి తరపున, స్త్రీల క్షేమమునకు పనిచేయుచున్న శ్రీమతి వి. టి. లక్ష్మి యం. ఏ. యల్. టి. గారు కృష్ణాజిల్లాలో పర్యటనము చేయుచూ బందరుకువచ్చి పెక్కుసంస్థలను ఉద్యోగస్థులను చూచి, తమ ఉద్యమము గూర్చి ఉపన్యసించుచూ, తమ ఉద్యమమునకు తోడ్పడవలెనని హెచ్చరించిరి.

మద్రాసురాష్ట్రి వ్యభిచారనిరోధచట్టముయొక్క ప్రాముఖ్యతనుగూర్చి విపులముగా బందరు మునిసిపల్ కౌన్సిలువారిఎదుట ఉపన్యసించి, స్త్రీలు వ్యభిచారవృత్తికి లోనై దుస్థితిలో యుండువారిని రక్షించి సక్రమపద్ధతులలో పెట్ట నవసరము ప్రతిమానపురి విధియైయున్నదనియు, అంగువిషయమై మద్రాసు విజిలెన్సుసంఘము స్థాపించబడి, స్త్రీ సదన సెంట్రల్ రెస్క్యూహోమును నెలకొల్పి ఎవ్విధముగా, ఎంతెంతమంది స్త్రీల మానరక్షణ చేయుచున్నది వివరించిరి. ఈ చట్టము సుమారు 35 మునిసిపాలిటీలలోను, 25 పంచాయతీలలోను అమలుజరుపబడి స్త్రీ సదన రెస్క్యూహోము బ్రాంచీలు స్థాపించబడినవనియు, అట్టి బ్రాంచి బందరులోను, బెజవాడలోను నెలకొల్ప వలెననియు, అద్దానికి మునిసిపాలిటీవారు, పూరులు సహాయము చేయవలెనని కోరిరి. మద్రాసు స్త్రీ సదన రెస్క్యూ హోమువారి కృషివల్ల మద్రాసు పట్టణములో అదివర్కు యున్న వ్యభిచారిణుల శాలలు 3000 లను 360 వర్కు తగ్గింపబడినవనియు 1937 నుండి 1941 వర్కు 800 బాలికలు రక్షింపబడినవనియు తెలియజేయుచూ, ఈ రక్షింపబడిన వారికి విద్య గరపి, వారిని మంత్రసానులుగను, నర్సులు మొదలగువారిగను తయారుజేసిరని చెప్పిరి. తదనంతరము కౌన్సిలు పాలిటన్ క్లబ్బు మెంబర్లకు కూడ క్లబ్బునందు ఉపన్యసించిరి.

ఆంధ్రవిశ్వవిద్యాలయ సెనేటు ఎన్నిక

వాల్తేరు, అక్టోబరు 3:—

పై విశ్వవిద్యాలయ రిజిస్ట్రారు యిట్లు ప్రకటిస్తున్నాడు. ఆంధ్రవిశ్వవిద్యాలయ సెనేటుకు తెలుగుభాష నియోజకవర్గంనుండి ఒక సభ్యుని ఎన్నుకోటానికి జరిగే ఎన్నికకు యీ క్రిందివారు సక్రమ అభ్యర్థులుగా నామినేటు చేయబడిరి. (1) విద్వాన్ జే. జి. సోమయాజి యం. ఏ. యల్. టి. గారు వాల్తేరు యూనివర్సిటీ కాలేజి లెక్చరరు (2) శ్రీ పి. వరదరామకృష్ణ యం. ఏ. గారు లెక్చరరు ఆంధ్రక్రైస్తవ కళాశాల గుంటూరు (3) శ్రీ టి. వెంకటరత్నం యం. ఏ. యల్. టి. గారు లెక్చరరు ఆంధ్రక్రైస్తవ కళాశాల గుంటూరు, త్వరలో తెలుపబడే తేదీలో ఎన్నిక జరుపబడును.

తెనాలి తాలూకా రైతుసంఘం ఎన్నికలు

నిడుబ్రోలు, అక్టోబరు 5:—

తెనాలి తాలూకా రైతుసంఘసభ్యుల సమావేశము నూతన కార్యవర్గము ఎన్నుకొనునిమిత్తం. అనంతవరంలో శ్రీ బాచిన సుబ్బారావుగారి (జిల్లా రైతుసంఘ కార్యదర్శి) అధ్యక్షతన సమావేశమయ్యెను. ఈ దినవారు నూతనకార్యవర్గముగ ఎన్నుకోబడిరి.

అధ్యక్షులు: శ్రీ పావులూరి ఆనందయ్యగారు గోవాడ.

ప్రధానకార్యదర్శి:- శ్రీ వెనిగండ్ల సత్యనారాయణగారు, చోనేపూడి. జాయింటు కార్యదర్శి శ్రీ యన్. నాగేంద్రరావుగారు, అనంతవరం.

తాలూకా రైతుసంఘ ఆఫీసుగోవాడలో పెట్టుటకు తీర్మానించబడెను.

మరి 8 మంది కార్యనిర్వాహకసభ్యులుగా ఎన్నుకొనబడిరి. (స్వ. వి.)

గుడివాడ మునిసిపాలిటి

సభ్యుల సంఖ్యను హెచ్చించవలెనను కోరిక

గుడివాడ, అక్టోబరు 5:—

గుడివాడ మునిసిపలు సంఘసభ్యుల స్థానములను 16 నుండి 20 కు హెచ్చించవలసినదిగా కోరుచూ ప్రభుత్వమువారికి ఈక్రింద సలహాలతో మునిసిపలుసంఘమువారు పంపిరి. మునిసిపాలిటీని 15 వార్డులుగా విభజించుట, ఈపదిహేను స్థానములు గాక అయిదు ప్రత్యేక స్థానములు- 2 మహమ్మదీయులకు, 1 ఇండియను క్రిస్టియనుకు, 1 నిమ్నజాతులకు, 1 స్త్రీలకు.

గుడివాడ మునిసిపలు కమిషనరుగారైన శ్రీ జి. రంగయ్యపంతులుగారు గుడివాడ డివిజన్ యుద్ధప్రచారక ఉపసంఘమునకు కార్యదర్శిగా యెన్నుకొనబడిరి. (స్వ. వి.)

వేరుసెనగవ్యాపారం పరిశ్రమ

కృష్ణాజిల్లా సెనగమిల్లు యజమానుల సూచన

మంచినెయ్యిఫ్యాక్టరీ స్థాపింపగోరుట

కె. ఎల్. నరసింహారావుగారు (వేరుసెనగ స్పెషలిస్టు) ఇట్లు వ్రాయుచున్నారు:-

కృష్ణాజిల్లా వేరుశనగమిల్లు యజమానుల సంఘంవారు ప్రభుత్వంవారికి యీదినవ ప్రణాళికను పంపిరి:—అందులో 1940 సం॥ నవంబరు డిశంబరులలో, బ్రిటిషు ఆహార మంత్రివర్గమువారు కోరిన సరకు సప్లయి చేయుటకు నుత్తరాపుకులుగల కొద్దిమంది యూరోపియన్ ఎగుమతిదారులు, చాలకొద్ది సరుకే కొని, బ్రిటిషుప్రభుత్వంవారొసంగిన రథ వేరుశనగవ్యాపారస్థులకుయివ్వక, టన్ను వద్ద రూ 30/- చొ॥న లాభంపొంది, చాల తక్కువధరల వ్యవసాయదారులకు ఒసంగియుండిరని తెలిపియుండిరి. ఇందు నిమిత్తం ఆంక్షన చేయగ, ప్రభుత్వంవారు, సదరు ఎగుమతి వ్యాపారస్థులవద్ద ఎంత ఎక్కువ లాభాలు పొందిరో అదంతా రిబేటు పుచ్చుకొంటామని చెప్పియుండిరి.

వేరుసెనగ నిధి

ప్రభుత్వంవారా ప్రకారం సుమారు రూ 10 లక్షలు రిబేటు వసూలుచేసిరనియు, మరి అంత సొమ్ము తాము యిచ్చి, ఇదంతా వేరుశనగ వ్యాపారం అభివృద్ధికి, శనగ పండించువారికి వ్యాపారస్థులకు సౌకర్యము లేర్పరచుటకు నిశ్చయించిరని తెలిసినది.

కావున యీ నిధిని తెలివిగా వినియోగించాలనువిషయమున తమ యీ సంఘంవారి అభిప్రాయం చెప్పదలంచిరి. (1) నిధి యే ప్రాంతమున కెంత వినియోగించవలెను, (2) దానిని రయితులకు వ్యాపారస్తులకు ఎక్కువ లాభించునట్లు వినియోగించుటెట్లు అను విషయము నిశ్చయింపవలసియున్నది.

1940 నవంబరు డిశంబరు మాసములందు బెజవాడ గుంటూరులనుండి ఎక్కువపంట ఎగుమతులకై వచ్చినది. కొనేవారు యీ యూరోపియనులు తప్ప యింకెవ్వరు లేనందున, వారు కొనమని చెప్పి అన్యాయంగా తక్కువ ధరలు యిచ్చిరి. ఆ తక్కువధరలకుగూడ చాల తక్కువసరకు కొన్నారు. ఎగుమతిదారుల లెక్కలుచూస్తే యీవిషయం స్పష్టంగా తెలియగలదు. అట్టియెడ బెజవాడపు రూ 30,000 లు మాత్రమే జాయింటు రిజిస్ట్రారుగారు నిర్ణయించుట వింతగానుంది. నిధిలో బెజవాడకో 1/30వంతు, గుంటూరుకో 1/30వంతు ఏర్పాటుచేసిన చాలునని వారనుకొనుట భావ్యంకాదు. బెజవాడ గుంటూరులకు సగమునిచ్చినా ప్రత్యేకించాలి.

ఇక నిధి వెచ్చించు విధంగూర్చి అనేక విధములను అభిప్రాయము లుండవచ్చును. వేరుశనగ వ్యాపారానికి శాశ్వతమగు లాభం చేసేటట్లు వినియోగించాలి. బెజవాడలో 500బస్తాల వేరుశనగకు సరిపోవు గిడ్డంగి కడతామంటున్నారు. ఆప్రాంతం మొత్తం పంటలో నూటిలో 1వంతుకి చాలదు, యీ గిడ్డంగి. ఇపుడు గిడ్డంగి లేదని ఎవ్వరూ యిబ్బంది పడలేరు.

వేరుశనగపంటను యీ దేశాలనుండి విదేశీయులు కొనుక్కొపోయి, దుంపనెయ్యి తయారు చేస్తున్నారు. మనపంట చవుకగ కొని అతిప్రియంగా తిరిగి మనకే దుంపనెయ్యి విక్రయిస్తున్నారు. ఇటీవల ఉత్తర ఇండియాలో యిట్టి దుంపనెయ్యి పరిశ్రమలు ప్రారంభమయినవి. బొంబాయి, కలకత్తా వ్యాపారస్తులు యీ ఫాక్టరీలకు మనరాష్ట్రం శనగ గొంపోయి లాభం పొందుచున్నారు. అట్టిచో మనరాష్ట్రంలోనే యిట్టి పరిశ్రమను స్థాపించి, వ్యవసాయదారులపంటకు మంచిధర చేకూరునట్లు ఏల చేయరాదూ? రాష్ట్రప్రభుత్వంవారు యిట్టి పరిశ్రమకు కావలసిన యంత్రసామగ్రి తెప్పించి, ధన సహాయం చేసినచో, యీ సంఘంవారు కావలసిన పెట్టుబడిలో సగం యివ్వగలరు. 10 టన్నుల యంత్రం, నూనె కుంభిపరచునది కృష్ణాజిల్లా తీరాన ఏర్పరిస్తే, పరిశ్రమ బాగా అభివృద్ధి చెందగలదు. వేరుశనగ నిధిని ఉపయోగించుటకు యింతకన్న మంచిమార్గముండదని సంఘంవారు సూచించిరి.

'ఆస్ప్రో' ప్రపంచము లో నొప్పులను జ్వరము న్ను నివారించుగొప్ప ఔషధము

MADE IN ENGLAND
'ASPRO'
REG. TRADE MARK

'ఆస్ప్రో' ఇప్పుడు ఇండియాలోని కుటుంబ ఔషధము. బాలురు మొదలు వృద్ధులవలకు.—అందరియొక్క నొప్పులను జ్వరములను పోగొట్టును. అతిశీఘ్రముగా పనిచేయును. బిడ్డలుకూడ నిర్భయముగా వాడవచ్చును. 'ఆస్ప్రో' అన్నిచోట్లను దొరకును. ప్రతి ఒక్క బిళ్లకూడ ప్రత్యేకముగా చెమ్మగాలి తూరని అరలో ప్యాకు చేయబడినది. ఏండ్ల పర్యంతము తాజాగాను, శుద్ధముగాను ఉండును.

'ఆస్ప్రో' 12 ఔషధగుణములను ఒకదానిలోనే కలిగియున్న మందు.

'ఆస్ప్రో' మలేరియా జ్వరమును త్వరగా పోగొట్టును, పోటులను నొప్పులను నిలిపివేయును.

తలనొప్పులను 5 నిమిషములలో అపును.
కీళ్లనొప్పులను ఒక్క రాత్రిలో నివారించును.
జ్వరమును కొద్ది నిమిషములలో తగ్గించును.
పండ్లనొప్పిని పార్శ్వపు నొప్పిని తక్షణము నిలిపివేయును.
పోటులను, నొప్పులను ఉపశమింపచేయును.
నిద్రలేని వారికి హాయి అయిన నిద్రను కలిగించును.
చికాకును పోగొట్టును.
జ్వర బుతుశూలలను పోద్రోలును.
పుక్కిలింతగా ఉపయోగించిన గొంతునొప్పి మాయమగును.
జలుబులను ఇన్ఫ్లుయెంజాను పటాపంచలు చేయును.
దెంగ్యూజ్వరమును అతిత్వరగా పోగొట్టును.
అంటువ్యాధుల బారినుండి కాపాడును.

ఆస్ప్రో గుండెకుగాని, పొట్టకుగాని చెడుపుచేయదు. 'ఆస్ప్రో'ను ఎప్పుడైనను సరే, నీటితోగాని, పండ్లరసముతోగాని, పాలతోగాని తీసుకొనవచ్చును. పండ్లరసముతో తీసుకొనునెడల బిళ్లను పొడి చేయవలెను.

వెల: 3 బిళ్లలు అణా 1. 30 బిళ్లలు 10 అణాలు

అపాయకరమైన మందులనువాడవద్దు- నొప్పిని జ్వరమును అపుటకు ఆస్ప్రో వాడుము.

పసిబిడ్డ నయినను నిర్భయముగా 'ఆస్ప్రో'ను వాడవచ్చును

డిస్ట్రిబ్యూటర్లు: జె. ఎల్. మారిపన్ సన్. అండ్ కోస్ (ఇండియా) లిమిటెడ్ పో. బా. 1370. (ఫోను 3126), బ్రాంచీలు. అన్నిచోట్లను అమ్మబడును

A.Tg. B. 108

దీపములు-ఆర్పించడము అపాయములకు కారణము..



ఎవరెడీ టార్చితో మిమ్ములను కాపాడుకొనుడు.



చీకటిలో ఎన్నియో అపాయములు తెలియక మరిగి యున్నవి. మనము అటువంటి అపాయములకు ఏలపాల్గొన వలయును? సాధారణముగా చీకటిపడినవెనుక కావువల నిమిత్తం ఎవరెడీ ఫ్లాష్‌లైటు వాడవలసినది. మరియు యీదీపములు లేనిదినములలో వాట్లను వాడుట ముఖ్యావశ్యకము. మీటార్చిలైట్లకు అసలు ఎవరెడీ బల్బులు, బేటరీలు వాడిన అధిక ఫలముల నిచ్చును.

ఇప్పుడే ఒక ఎవరెడీ టార్చిలైటును కొని మిమ్ములను రక్షించుకొనుడు.

EVEREADY
FLASHLIGHTS, BATTERIES & BULBS
అవిదీర్ఘకాలము పనిచిచ్చును

లండను మార్కెట్టు

(యూ. స్పె. కేబిల్)

లండను, అక్టోబరు 6.

స్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారం ఉత్సాహకరంగా నుండెను. చాలావరకు అన్ని బాటాల వెలలు అభివృద్ధి గాంచెను. నిల్టు ఎడ్జీలు, పారిశ్రామిక బాటాల వెలలు ఎక్కువగా నుండెను. రబ్బరు షిప్పింగు బాటాలు స్థిరంగా నుండెను. జపాను బాండ్లు కొద్దిగా మందగించెను. బ్రెజిల్ బాండ్లు హెచ్చెను. వాల్ స్ట్రీటు వ్యాపారం నిలుకడతో నుండెను.

బొంబాయి మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, అక్టోబరు 6:—

స్టాక్ ఎక్స్ఛేంజి ధరలు నిలుకడతో ప్రారంభమై గిరాకీవల్ల మరి కొంత పెరిగెను. తాతాషిఫర్లు రూ 2152-8-0 తో ప్రారంభమై రూ 2135 కు తగ్గి ముగింపు వేళకు రూ 2151-4-0 మళ్లీ పెరిగెను. మిల్లు బాటాలు కూడా నిన్నటి వెలలకంటె పెరిగెను. జి. పి. మార్పు లేకుండెను.

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, అక్టోబరు 6 —

బొంబాయి ప్రత్తిమార్కెటులో ముగింపు వేళకు ధరలీ క్రిందివిధముగా ఉన్నవి:—

బ్రోచ్ (క్రొత్త ఏప్రిల్-మే 1942)		228-8-0
ఉమ్రా	(డిసెంబరు జనవరి)	174-8-0
,,	(మార్చి-1942)	170-12-0
బెంగాల్	(డిసెంబరు-జనవరి)	144-0-0
,,	(మార్చి-1942)	145-0-0
,,	,, అత్యధికము	229.8-0
,,	,, అత్యల్పధర	222-0-0

దూది ధర నిలుకడతో ప్రారంభమై తదనంతరం మందగించెను. ధర కొంత అభివృద్ధి గాంచి మళ్లీ మందగించి ముగింపు వేళకు నిలుకడ జెందెను.

బొంబాయి పంటలు

బొంబాయి, అక్టోబరు 6:—

గోధుమలు	(మే)	రూ 6-7-0
ఆవిశెగింజలు	(మే)	రూ 8-10-0
వేరుసెనగలు	(ఫిబ్రవరి)	రూ 40-14-6

(అ. ప్రె.)

కొలొంబో రబ్బరు

కొలొంబో, అక్టోబరు 6

నేడు రబ్బరువెల చాప 55డ్

క్రేప్ 57½ సెంటు.

శనివారంనాటి ముగింపువెలలు అవే.

సింహళపు పంటలు

కొబ్బెర (బారువ 1-కి) రూ. 34/00

కొబ్బెరనూనె తెల్లది (యఫ్ పి. బి. టన్ను 1-కి) రూ. 280/00 (నామకము)

(అ. ప్రె.)

చెన్నపురి ధరలు

మదరాసు, అక్టోబరు 7:—

ఇండియాప్రభుత్వ ఋణపత్రములు

2½% 1948-52 94/14/0 3% 1941 100/-, 3% 1951-54 99-14-0 3% డిఫన్సు ఋణము 1946 3% 1968-65 95-0-0 3½% జి. పి. 96-0-0 3½% 1947-50 103-4-0 4% 1948 108/15 4% 1960-70 110-8-0, 4½% 1955-60 114/10 5% 1945-55 111/5.

మదరాసు ప్రభుత్వ ఋణములు

3% 1952 99-5-0 3% 1953 99-4-0, 3% 1959 97-0-0.

మైసూరు ప్రభుత్వము

3% 1956-61 105/0, 3½% 1951-58 108-8-0, 108-2-0 4% 1953-63 115/12, 5% 1955 127/8, 6½% 1941-51 101/

కొచ్చిను ప్రభుత్వము

3½% 1956-61 104/14, 5% 1948-53 5% 1955 105/8 4½% 1956 105/1.

వేరుసెనగలు

చెన్నపురి, అక్టోబరు 7:—

(531 పౌ॥ బాకీ 1-కి ఎక్స్ కోస్తాగిడ్డంగులు)

మెషిన్ పప్పు ఆఫీసురకం 28-12-0 29-12-0

స్థానిక రకం

వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి) వెల చెప్కురకం 63/- 63/8

ఎక్స్ పెల్లర్ 66-0-0 67-0-0

టెంకాయనూనె కాండి పెకాంగ్ 500 పౌ గలది వెల కొలొంబో 73-0-0

ఆముదము (మిల్ డెలివరి) ఎక్స్ పెల్లరు ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వ రకం 80-0-0.

చక్కెర ధరలు

ప్యాక్టరీ		28-12-9
కాన్పూరు	28 4-9	28-8-9
ఉయ్యూరు		28-3-9
పామర్లకోట		స్టాపు లేదు

మదరాసు రేడియో

(8-10-1941)

మదరాసు స్టేషను

(వి. యం. యం. 211 మరియూ 41.27 మీటర్లు) ఈదినము: 7-30 గం. తెలుగులో వార్తలు. 7-40 గం. తమిళమున వార్తలు. 7-50 గం. యుద్ధవార్తల విమర్శ లేదా సంగీతం. 8-0 గం. గ్రామఫోను రికార్డులు. 8-15 గం. ఆంగ్లమున వార్తలు. 8-25 గం. శ్రీ బి. భావ్యనాయుడు (వీణ) 9-0 గం. ముగింపు.

2 వ ప్రసారం. మధ్యాహ్నము: 1-0 గం. శ్రీ బి. భావ్యనాయుడు (వీణ) 1-30 గం. ఆంగ్లమునవార్తలు. 1-35 గం. అనసూయ సీతాకన్యలు 2-0 గం. తమిళమునవార్తలు. 2-5 గం. తెలుగులోవార్తలు. 2-10 గం. పైనూర్కాళ్లకై ప్రసారం. 2-40 గం. గ్రామఫోను రికార్డులు. 3-0 గం. ముగింపు.

(211 మీటర్లు) సాయంకాలం: 4-0 గం. పిల్లల విద్యావిషయిక ప్రసారం (తమిళం) 4-30 గం. యూరోపియను సంగీతపు రికార్డులు. 5-0 గం. శ్రీ ఆర్. యస్. లోకయ్య (క్లారియనెట్) 5-45 గం. స్త్రీల గ్రామఫోనురికార్డులు. 6-0 గం. ఆంగ్లమునవార్తలు 6-5 గం. శ్రీ కే. రాఘవన్ (గాత్రం) 6-30 గం. శ్రీ ఆర్. యస్. లోకయ్య (క్లారియనెట్) 7-0 గం. విమానదాడిరక్షణలగూర్చి తమిళమున ప్రసంగం 7-10 గం. శ్రీ కే. రాఘవన్ (గాత్రం) 7-25 గం. వాణిజ్యవార్తలు. 7-30 గం. తెలుగులో వార్తలు. 7-45 గం. తమిళమున వార్తలు. 8-0 గం. శ్రీ యస్. రాజం (గాత్రం) 8-30 గం "రాజదర్శనం" తెలుగునాటకం (రచయిత- శ్రీ టి. శివశంకరశాస్త్రి) 9-0 గం. వార్తలుగూర్చి అమెరికను విమర్శ, 9-10 గం. గ్రామఫోనురికార్డులు. 9-15 గం. స్థానికవార్తలు, ప్రకటనలు. 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 9-45గం. యుద్ధవార్తలవిమర్శ. (బి. బి. సి. ప్రసారం) 10-0 గం. యూరోపియనుసంగీతం 10-30 గం. ముగింపు.

(41.27 మీటర్లు.) సాయంకాలము 4.0 గం. నుండి 5-45 గం. వరకు 211 మీటర్లలో వలె. 5-45 గం. నుండి (60.98 మీటర్లు) సా. 6-0 గం. నుండి 6-5 గం. వరకు 211 మీటర్లలో వలె 6-5 గం. గ్రామీణులకై ప్రసారం. (తెలుగు) 6-35 గం. కన్నడమున వార్తలు 6 45 గం. నుండి 7-45 గం. వరకు 211 మీటర్లలోవలె. 7-45 గం. థిన్లీ టేకిటెమో ఆర్కెస్ట్రా 8-0 గం. నుండి 9-30 గం. వరకు 211 మీటర్లలో వలె. 9.30 గం. శ్రీ యస్. రాజం (గాత్రం) 10-0 గం. శ్రీ ద్వారం వెంకటస్వామినాయుడు (ఫిడేలు) శ్రీ అరి మూకుడి రామానుజఅయ్యంగారు రికార్డులు. 10-30 గం. ముగింపు.

* * *

తిరుచినాపల్లి స్టేషను

1-వ ప్రసారం. (39½ మీటర్లు.) ఈదినము: 7-30 గం. గ్రామఫోనురికార్డులు. 7-40 గం. తమిళమున వార్తలు. 7-50 గం. శ్రీమతి పి. యం. సరస్వతి అమ్మ (గాత్రం) 8-15 గం. ఆంగ్లమున వార్తలు. 8-25 గం. ఫిలింపాటల రికార్డులు. 9-0 గం. ముగింపు.

2-వ ప్రసారము. మధ్యాహ్నం: 1-0 గం. గ్రామఫోను రికార్డులు. 1-30 గం. ఆంగ్లమునవార్తలు. 1-35 గం. శ్రీమతి పి. యస్. సరస్వతిఅమ్మ (గాత్రం) 2-0 గం. తమిళమునవార్తలు. 2-5 గం. విద్యావిషయిక ప్రసారం. 2.30 గం. ముగింపు.

3-వ ప్రసారం. సాయంకాలం: 5-0 గం. శ్రీమతి కే. సావిత్రిఅమ్మాళ్ (గోటువాద్యం గాత్రం). 5-45 గం. సంగీతపాఠం 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-5 గం. గ్రామీయులకై ప్రసారం. 6 30 గం. శ్రీ టి. కే. కృష్ణమూర్తిపిళ్ళ (ఫిడేలు) 7-0 గం. యస్. జి. కిట్టప్ప గ్రామఫోను రికార్డులు. 7-15 గం. వార్తావిశేషాలు. 7-30 గం. ప్రకటనలు రికార్డులు. 7-45 గం. తమిళమున వార్తలు. 8 0 గం. శ్రీ కే సావిత్రిఅమ్మాళ్ (గోటువాద్యం గాత్రం). 8-45 శ్రీ టి. కే. కృష్ణమూర్తిపిళ్ల (ఫిడేలు) 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 9-45 గం. యుద్ధవార్తల విమర్శ. బి. బి. సి. ప్రసారం) 10-0 గం. ముగింపు

వెండి బంగారు ధరలు

చెన్నపురి, అక్టోబరు 7:—

పసరను 1-కి (టోకుధర)	28-9-3
పసరను 1-కి (చిల్లరధర)	28 10-0
పింటుబార్ గోల్డు తులా 1-కి (రడీ)	42 0 6
,, ,, (వా)	42-2 6
గోల్డుయూసా తులము 1-కి	41 10 0
పీపుబెండి తులము 100-కి (రడీ)	63-14-0
బెండి ,, (వాయిదా)	62-15 0
బెండిసలము 1-కి	0 10 6

వైమానిక శిక్షణ

మద్రాసు ఫ్లయింగుక్లబ్బు వార్షికసభ

సైదాపేట, అక్టోబరు 5:—

మదరాసు ఫ్లయింగుక్లబు వార్షికసభ ఈ వారం సాయంకాలం మీనంబాకం విమానశాలలో క్లబ్బు అధ్యక్షుడు డాక్టరు డైసను గారి అధ్యక్షతకింద జరిగింది. నేటి సభయొక్క ముద్దేశము సభలో గౌరవకార్యదర్శి ఫ్లయిటులెఫ్టినెంటు డి. ఎల్. లాగారు సభ్యులకు తెలియజేశారు. అధ్యక్షుడు నివేదిక ప్రతులను సభ్యులకు అందజేశాడు. దానిలోని విషయాలీక్రింతగా వున్నాయి.

"ఇండియా గవర్నమెంటువారు మాయందు ప్రకారం యీ సంవత్సరం కూడా ధనసహాయం చేశారు. 1940 జూనులో దొరతనంవారు నిశ్చయించిన పద్ధతి ప్రకారం ఆర్. ఏ. ఎఫ్. లోను ఐ. ఎ. ఎఫ్. లోను పనిచేయగోరినవారికి ట్రెయినింగు యియ్యడానికి సివిలు యావియేషను ఫ్లైంగు క్లబ్బుల డైరెక్టరులు పూనుకున్నారు. 1940 జూనులో మదరాసు గవర్నమెంటువారు మొదట 5 యేళ్లవరకు సాలుకు 10 వేల రూపాయల వంతున గ్రాంటు యిచ్చారు. ప్రెసిడెన్సీ ఫ్లీటు ఫ్లయింగుస్కీమును కొనసాగించుటకు యీ మొత్తంలో హెచ్చుభాగం ప్రత్యేకించబడెను. మదరాసు ప్రెసిడెన్సీలో వున్న బ్రిటిషు పౌరులైన యువకులలో ఇండియను ఎయిరుఫోర్సులో ఆఫీసరులుగా పనిచేయడానికి అర్హులని నిశ్చయించబడినచో ట్రెయినింగును బడయుటకు అంగీకరించిన వారికి ట్రెయినింగు యియ్యబడెను. దీనికి మిక్కిలి తక్కువరేటు గంటకు 10 రూపాయలు. 1200మంది దరఖాస్తులను పంపారు. వీరిలో యీసంవత్సరం 55 మందికి ట్రెయినింగుయియ్యబడెను. 1930 మే నెల మొదలు డిశంబరువరకు యీ నెలలలోను వక నెలకు దామాషాను 223 గంటలసేపు విమానాలు యెగురాయి. సామాన్యపరిస్థితులలో వక నెలకు 110 గంటలసేపు మాత్రమే విమానాలు యెగురుతాయి. తగినవారిని నిర్ణయించవలసిన విషయంలో యీస్కీములోవున్న యిబ్బందులు అనుభవంవల్ల అధికారులకు తెలిసినందున వారు స్కాలరుషిపు స్కీమును యేర్పరచడం జరిగింది. గవర్నరు యుద్ధనిధిలో నుంచి 50 వేల రూపాయలు విరాళంగా యియ్యబడినందున యిది కొనసాగింది. చాలా దరఖాస్తులు వచ్చాయి. వాటిలోనుంచి ఎన్నుకోబడిన 18 మందికి 1941 జనవరిలో ట్రెయినింగు ప్రారంభమయింది. ట్రెయినింగు యియ్యడానికి గ్రేటుబ్రిటనునుంచి 4 విమానాలున్ను, ఆస్ట్రేలియానుంచి 3 విమానాలున్ను మొత్తం 7 విమానాలు తెప్పించబడెను. ప్రెసిడెన్సీ స్కీమును అమలు జరపడంలో చిక్కులు చాలా విస్తారంగా వున్నప్పటికి సంఘంవారు అధికోత్సాహంతో దానిని కొనసాగించారు.

ఈ క్లబ్బుకు ధనలోపమెలేమాత్రంలేదు గనక యీ రాజధానిలోను, యితర రాజధానులలోను వున్న యువజనులలో ఎయిరుఫోర్సు ఆఫీసరులుగా పనిచేయడానికి తగినవారు హెచ్చుమంది దొరకినట్టయితే పని సరిగా జరుగుతుంది. మరి వకక్లబు హవాసును గురివక హాంగరును కట్టించటానికి యీ సంవత్సరాంతమున ఇండియా గవర్నమెంటువారనుమతినిచ్చారు.

ఖర్చులుపోగా 2000 రూపాయలు మిగిలాయి. ప్రమాదాల రిజర్వునిధిలో యిప్పుడు 17883 రూపాయి లున్నాయి. రీప్లేసుమెంటుఫండులో 8350 రూపాయలున్నాయి ఈక్లబ్బు కిప్పుడు 12793 రూపాయిల ఖరీదుగల విమానాలున్నాయి. 35 ఏ. లైసెన్సులను, బి. లైసెన్సును యియ్యడానికిన్ని 26 ఏ. లైసెన్సును, 3 ఏ. 1 లైసెన్సులను, 2 బి లైసెన్సులను రిన్యూచేయడానికిన్ని కావలసిన విషయాలు బోధించబడెను. నివేదిక యున్ను ఆమోదించబడెను. అధ్యక్షునిని సేవను ప్రశంసిస్తు కే. ఈశ్వరనుగారుపపాదించతీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడెను. పత్రికలవారు క్లబ్బువారి పనినిగూర్చి బాగా ప్రచారం చేసినందుకు వారిని ప్రశంసిస్తూ టి. ఎం. దొరసామిగారు రూపపాదించిన తీర్మానంకూడా ఆమోదించబడెను.

హిందీ పరీక్షలు

నవంబరు 1, 2 తేదీలలో జరుగు హిందీ పరీక్షలకు దరఖాస్తులను అక్టోబరు 5 వ తేదీలోగా పంపవలెను విద్యార్థులు, దసరా సెలవులు వచ్చినందున, కట్టలేక పోయినందున, దరఖాస్తు రుసుము చెల్లింపవలసిన తేదీ 10 వ తేదీవరకు పొడిగించబడెను. 15 వరకు జరిమానా లేకుండా చెల్లించవచ్చని కార్యదర్శి ప్రకటించుచున్నారు

హిందీప్రచారవారం ముగింపు

మదరాసు, అక్టోబరు 6:—

హిందీప్రచారవారం ముగింపు సందర్భమున శనివారం 4 వ తేదీ ఒక వినోదప్రదర్శనం సభా మందిరమునందు జరిగెను. కుమారి కౌశల్య (8 సం॥) బాలిక నృత్యము, రామచంద్రను విద్యార్థి హిందీగానము ఒక హిందీ ఫార్సు జరిగెను. కె. సంజీవకామతుగారు బహుమతులు పంచియిచ్చిరి.

స్కౌటుసంఘాల యేకీభావం

హిందూస్థాను స్కౌటుసంఘంవారి సభ

సర్ పి. ఎస్. శివస్వామయ్యరుగారి ఉపన్యాసం

మదరాసు, అక్టోబరు 6:—

మదరాసుజిల్లా హిందూస్థాను స్కౌటు సంఘంవారి సమావేశం నిన్న సాయంకాలం రాయపేటలో లింబ్టీతోటలో సర్ పి. ఎస్. శివస్వామయ్యగారి అధ్యక్షతకింద జరిగింది. స్కౌటువుద్యమంలో యేకీభావమును గురించి ఆ సభలో సర్ పి. ఎస్. శివస్వామయ్యరుగారు యీ లాగు మాట్లాడారు.

"ఇండియాలో బవరలు బేడెనుపవెలుగారు మొదట యేర్పరచిన స్కౌటుసంఘమున్ను దరిమిలాను యేర్పడిన హిందూస్థాను స్కౌటు సంఘమును కలసి వక్కటే సంఘంగా యేర్పడవలెను. స్కౌటు సంఘాలవారు ఏ. ఆర్. పిదళాలలో ముఖ్యంగా చేరవలెను. నా చిన్నతనంలో స్కౌటు సంఘములేవు. వీటి మూలంగా దేశానికి సేవ చేయడానికి యువజనులకు చాలా అవకాశాలు కలుగుతున్నాయి. జాతీయాభిమానం సహకారం, విశేషయత యివి ముఖ్యంగా వుండవలెను. భారతజాతిని శాశ్వతంగా పరాధీన స్థితిలో వుంచడం యెవరికీ సాధ్యంకాదు. అతి శీఘ్రకాలంలోనే మన దేశానికి స్వాతంత్ర్యం లభిస్తుంది."

సభలో మొదట స్కౌటుపతాక వందనము స్కౌటుల వ్యాయామక్రీడలు గోపాలపురంలోటసుగ్రూపు స్కౌటు బాలికల గోపికానృత్యం మొదలైనవి జరిగాయి. అధ్యాయములో జరిగిన ట్రెయినింగు శిబిరంలో నెగ్గినవారికి సర్టిఫికెట్లు యియ్యబడెను. హిందూస్థాను స్కౌటుసంఘం యేర్పడి 15 నెలలమాత్రమే అయింది. బాలురకు బాలికలకు వేరువేరుగా దళాల నేర్పరచలేదు. వక్కడళంలోనే బాలురును బాలికలను కూడా చేరుస్తున్నారు.

మదరాసురాష్ట్రంలో పొగాకు వ్యాపారం

మార్కెటింగు ఆఫీసరు నివేదిక

మదరాసు, అక్టోబరు 6:—

మదరాసు ప్రెసిడెన్సీలో పొగాకు వ్యాపారమునుగురించి మార్కెటింగు ఆఫీసరు దొరతనంవారికి పంపిన నివేదికను గతనెల 30 తేదీన దొరతనంవారు ప్రకటించారు. దానిలో యీలాగు వుంది. "మదరాసు ప్రెసిడెన్సీలో సాలుకు 2500 లక్షల పౌనుల పొగాకు పండుతూవుంది మరి నాలుగు రాష్ట్రాలలో పొగాకు యింతకంటె హెచ్చుగా పండుతూవుంది. పంట అధికత్వమనుబట్టి మదరాసు అయిదవ స్థానంలో వుంది. 1938-39లో ఇండియాలో పండిన మొత్తంపొగాకు ఖరీదు 87కోట్లరూపాయిలు. దీనిలో మదరాసు ప్రెసిడెన్సీలో పండిన పొగాకు ఖరీదు 5కోట్లు. సిగరెట్లకు పనికి వచ్చేపొగాకు పంట 1920లో యీప్రెసిడెన్సీలో ప్రారంభమయింది. 1938 39లో లక్షయకరాలభూమిలో యీరకంపొగాకును పండించారు అన్నిజిల్లాలలోకంటే గుంటూరు జిల్లాలోనే పొగాకు పంట చాలా హెచ్చుగా వుంది

గుంటూరుజిల్లాలో	1,28,900 యకరాలు
విశాఖపట్టణం జిల్లాలో	39,350 ,,
కొయంబుత్తూరు జిల్లాలో	29,100
తూర్పుగోదావరిజిల్లాలో	17,500

మదరాసు ప్రెసిడెన్సీలో దామాషాను వకసాలుకు 1,500 లక్షల పౌనుల పొగాకు ఖర్చుపడుతూవుంది. దీని ఖరీదు ఆరుకోట్ల రూపాయలు. వక్కొక్కమనుష్యుడు వాడే పొగాకు మొత్తం దామాషాను.

అమెరికాలో	7 పౌనులు
బర్మాలో	6
ఇంగ్లాండులో	4
మదరాసు రాష్ట్రం	3.2
ఇండియా మొత్తంలో	2 9

మదరాసు ప్రెసిడెన్సీలో విశాఖపట్టణం గోదావరి కృష్ణా గుంటూరుజిల్లాలలో పొగాకు చుట్టలవాడుక దక్షిణజిల్లాలోకంటే చాలా హెచ్చుగావుంది. పొగాకును నమలడం అలవాటు దక్షిణజిల్లాలలోను పశ్చిమసముద్ర తీరంలోను చాలా హెచ్చుగావుంది."

మదరాసు విశ్వవిద్యాలయ ప్రత్యేక పట్టప్రదానోత్సవం

మదరాసు విశ్వవిద్యాలయ ప్రత్యేక పట్టప్రదానోత్సవం అక్టోబరు 31 వ తేదీ మధ్యాహ్నం 11 గం. చిపాకులో సెనేటు భవనమున జరుగును. ప్రాచ్య విజ్ఞానపరీక్ష, రాజకీయఆర్థికశాస్త్రాల పరీక్షలు, గ్రంథాలయ నిర్వహణ పరీక్ష, భారతీయ సంగీతపరీక్ష యూరోపియను భాషల పరీక్షలందు ఉత్తీర్ణులైనవారికి బిరుదులు నొసగబడును.

నాయకుల విడుదల

ప్రకాశం, సి. ఆర్. గోపాలరెడ్డిగార్లు

నేడు మదరాసులో ఘనమగు స్వాగతము

మదరాసు, అక్టోబరు 7:—

శ్రీ టంగుటూరు ప్రకాశం, సి. రాజగోపాలాచారి, బెజవాడ గోపాలరెడ్డిగారు, మదరాసు మాజీమంత్రులు నేడుదయం 7 గం. మదరాసు చేరినపుడు ఘనమగు స్వాగతము సంగబడెను. వీరు మువ్వురును నిన్న తిరుచినాపల్లి సెంట్రలు జెయిలునుండి విడుదల చేయబడి కొంతతడవు డా॥ రాజనుగారింట విడిసి, త్రివాండ్రం ఎక్స్ప్రెసులో బయలుదేరి నేడు వచ్చిరి.

ప్రకాశం, గోపాలరెడ్డిగార్ల శిక్షాకాలం పూర్తియైంది. రాజాజీగారికి ఇంక కొద్దిరోజులు మిగిలియున్నను స్పెషలు రెమిషన్ ఒసంగబడెను. వారి సోదరుని కుమారులు ఇరువురు ఇటీవల చనిపోయినందున రాజగోపాలాచారిగారు సోదరుని చూచుటకు నేడురాత్రి బెంగుళూరునకు పోవుచున్నారు. బి. గోపాలరెడ్డిగారు నేడు మధ్యాహ్నం బండిలో నెల్లూరు పోయిరి.

ప్రకాశంగారు కొద్దిగ చిక్కియున్నారు. అనేకమంది కాంగ్రెసు నాయకులు, పెద్దలు పిన్నలు ఎగ్మూర్ స్టేషన్ వద్ద రైలురాగానే నాయకులున్న బండివద్దకు పోయి పూలమాలలువేసిరి. వారిలో ఎస్. సత్యమూర్తి, డా॥ సుబ్బరాయను, కె. శ్రీనివాసను, టి. టి. కృష్ణమాచారి, బి. ఎస్. మూర్తి, మోటూరి సత్యనారాయణయ్య, వంగల్లు కోదండరామరెడ్డి (నెల్లూరు) మంతెన వెంకట్రాజు, ఒబేదుల్లాఖాను, చల్లా జగన్నాథం, నేతి సుబ్రహ్మణ్యం, ఎం. వి శర్మ, ఎ. సి. సుబ్బారెడ్డి, (అధ్యక్షులు, నెల్లూరు) వేబూరు సుబ్బరామరెడ్డి, డా॥ యు. కృష్ణరావు, ఆర్. ఆర్. దళవాయి, సామి వెంకటాచలంచెట్టి సత్తశాల వెంకట్రాం, తి కె. టి. తాతాచారి (చిత్తూరు) మోహన్ లాల్ మెహతా, టి. రాఘవాచారి, కొమ్మారాఘవయ్య, లాల్ దాసు గోవిందదాసు, పి ఎం. అదికేశవులు నాయకరు, బి. ఎస్. శర్మగార్లు మున్నగువారు వచ్చియుండిరి.

కుశల ప్రశ్నలఅనంతరం రాజగోపాలాచారిగారు మాంబళం, ప్రకాశం, గోపాలరెడ్డిగార్లు స్వరాజ్యభవనములకును వెడలిపోయిరి. త్రోవలో తాంబరం స్టేషనువద్ద అనేకమంది క్రిస్టియను కాలేజి విద్యార్థులు స్టేషనువద్ద నాయకులను సందర్శించి, ఫోటోలు తీసికొనిరి. లయోలా కాలేజి విద్యార్థులు రైల్వే లైను ప్రక్కనే నుమిగూడి, వడిగా పోవుచున్న రైలులో నున్న నాయకులను దర్శించి జయధ్వానములు చేసిరి.

విశేషరులు సందర్శింపమాజీ మంత్రులు నుస్థరను యిపుడప్పుడే చెప్పట కేమితేదగిరి. నేడు సాయంకాలం చూళైలో జరుగు గాంధి జయంతి సభయందు ఉపన్యసింపనున్నారు.

కీర్తిశేషులైన ఇ. ఎల్. అయ్యరుగారు

మదరాసు, అక్టోబరు 7:—

ఇ. యల్. అయ్యరు బారిస్టరుగారు, 56 వ ఏట క్షయవ్యాధితో పరకువాకము నందు ఆదివారం రాత్రి చనిపోయినని తెల్పుటకు విచారమగు చున్నది. వీరు 1911 నుండి బారిస్టరు వృత్తిమందుండి, న్యూజెంటు గ్రాంటుగారితో గూడ పనిచేసిరి. బెసెంటు నిర్బంధమునందున్నపుడు ఆమె విడుదలకై లండనులో అర్జీపెట్టుటకు ఇంగ్లాండు పోయి, అచట కార్మిక పరిస్థితులు, కార్మికోద్యమములను బాగా తెలుసుకొని, మదరాసునకు తిరిగివచ్చినాక కార్మికోద్యమము నడిపించిరి. స్వధర్మ అను పత్రికను నాలుగైదేండ్లు నడిపిరి. కాల్పోలేకను కొన్నిలక్షలుగా కొంతకాలం ఉండిరి. 1920 లో బారిస్టరు వృత్తి విడిచి, తిరిగి కొన్నేళ్లక్రిందటనే ప్రారంభించిరి. 'క్రైస్సుక్రిమినల్సు, అండు కోర్టుస్' అని ఒక చిన్న పుస్తకం వ్రాసియుండిరి. భార్య, ఇద్దరు కుమారులు గలరు.

ఎగ్మూరు పోలీసుకోర్టులో నిన్నను వీరిని గూర్చి పరామర్శ జరిగి 5 నిముసములు కోర్టు వ్యవహారములు వీరి గౌరవార్థం నిలిపివేయబడెను.

మదరాసు, అక్టోబరు 5:—

మదరాసురాష్ట్ర సేవనలు డెమాక్రటికు పార్టీ యూనియనువారు నేడు ఎస్. సత్యయ్య మొదలియారుగారి అధ్యక్షతను సమావేశమయి, ఒరిస్సాలో కాంగ్రెసేతర మంత్రివర్గ నియామకం ఏర్పాటులను కొనియాడుచు, ప్రభుత్వంవారు యింకను జాతీయపక్షములనబడు రాజకీయపక్షములయిన మోహాటు చూపుచున్నందుకు విచారించుచున్నామని జెల్పుచు తీర్మానించిరి.

సౌఖ్యమునకు రెక్సోనా

ఇరువిధముల మంచిచేయు అందమైన సబ్బు.

రుద్దినప్పుడల్లా ముచ్చటైనసురుగు, దానితో అయ్యేపసులు రెండువిధాలు. ఒకటి నిరామయంగా శుభ్రపరుస్తుంది. చర్మాన్ని తరుచుగా వేధించే క్రిములన్ని తొలగిస్తుంది. ఇందుగల పుష్టికరమైన నూనెలు చర్మానికి నోరూరచేస్తవి. చర్మం స్వచ్ఛంగాను, మిలమిలమంటూ తేజరిల్లుతూ ఉంటుంది. మీ చర్మస్వాస్థ్యాన్ని సంరక్షించి, మీ చర్మ లావణ్యాన్ని కాపాడుతుంది. కనుక నేమీరు రెక్సోనాసబ్బుని అనుష్ఠానంగా వాడండి.

Rexona సబ్బు, లేపం:— తనూలావణ్యాన్ని సంరక్షించి, శోభను పెంపొందిస్తవి.

రెక్సోనాలో ప్రత్యేక వస్తువు కాడిల్-మీపాలిటి వరప్రసాదం

ఆరోగ్య వస్తువులలో ప్రత్యేక పదార్థం కాడిల్ రెక్సోనాలో చేరిఉంది. చర్మాన్ని సూక్ష్మంగాను, మృదువుగాను చేసే శక్తి దీనికేకద్దు. ఇది చర్మంలోపలికి పోతుంది. మీ అశుభ్రతలనన్ని పరిశుద్ధం చేస్తుంది.

రెక్సోనా లేపము లేకుండా ఏకుటుంబము యుండకూడదు. కురుపులని, చాకలి అంటును, పేడిదద్దుర్లను, చల్లపరిచి శీఘ్రంగా నయంచేస్తుంది.



REXONA PROPRIETARY LIMITED. RP 16—169 TL

సేలంజిల్లాలో ఇనుపగనులు

భూగర్భ పరిశోధకసంఘం వారి నివేదిక

మదరాసు, అక్టోబరు 6; —

సేలంజిల్లాలో యినుపగనులను గురించి శాస్త్రజ్ఞులు డిపార్టుమెంటువారు సక్రమ పద్ధతిని సర్వేచేసి మదరాసు గవర్నమెంటువారికి నివేదికను పంపారు. దీనిని దొరతనంవారు ప్రకటించారు. దానిలో వారిలాగువ్రాశారు.

సేలంజిల్లాలో కంజమల (కొండ) లోను గోదుమలలోను ఆసమీపంలోను ఆత్తూరులోను యీ గనులు కనపడ్డాయి.

1. కంజమల కొండలో మాగ్నిటైటు క్వార్టజురాళులో మూడురకాలు కనపడ్డాయి. ఈకొండలో 100 అడుగుల లోతులో 580 లక్షల టన్నుల యినుము దొరుకుతుంది. 10 ఘన అడుగుల యినుము ఒకటన్నుతూగుతుంది.

2. గోదుమల కొండలోను, దాని పరిసరప్రాంతంలోను పడమటినుంచి తూర్పుకు 3½ మైళ్ల పొడుగున భూమిలో యినుము కనబడ్డది. మొత్తం 120:(12.5) లక్షల టన్నులు. ఈకొండకు పడమటను ఈశాన్యంలోను ఆగ్నేయంలోను ఇతర రకాల ఇనుమువుంది. దీనిపొడుగు 10 మైళ్లు. ఇక్కడి మొత్తం 100 లక్షటన్నులు. ఈరెండు కొండలలోను మొత్తం 810 లక్షల టన్నులు.

అంతర్జాతీయ కార్మికసభ

ప్రభుత్వమునకు ట్రేడ్ యూనియనుకును భేదాభిప్రాయము

సిమ్లా, అక్టోబరు 6:—

రాబోవు అంతర్జాతీయ కార్మికసభలో కార్మికుల ప్రతినిధివిషయమై ప్రభుత్వమువారికిని, ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ వారికిని అభిప్రాయభేదము కలిగియుండెను. ఇందువిషయమై దర్యాప్తుచేయగా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ వారు మధ్యరాష్ట్ర ఎసెంబ్లీ కాంగ్రెస్ సభ్యులను. వి. ఆర్. కాలప్పగారి పేరు సూచించిరనియు, ఈ పేరు ప్రభుత్వమునకు యిష్టముగా లేకపోయెననియు తెలియుచున్నది. (ఫ. వి.)

భారతదేశపు చక్కెర ఎగుమతి

అంతర్జాతీయ కన్వెన్షనును పునరుద్ధరించుటకు ఆలోచన

(మా ప్రత్యేకవిలేఖరి)

సిమ్లా, అక్టోబరు 6:—

సముద్రమువీరుగా భారతదేశము చక్కెర ఎగుమతిచేయరాదు అని నిర్ణయించి ఇంటర్ నేషనల్ సుగర్ కన్వెన్షనును పునరుద్ధరించుటకు ఇండియా ప్రభుత్వమువారిప్పుడు ఆలోచించుచున్నట్లు తెలియుచున్నది. ప్రస్తుతము అమలులోనున్న కన్వెన్షను రాబోవు ఏప్రిల్లో అంతమొందును.

సుగర్ సిండికేటులో చర్చలు

సైనిటాలు, అక్టోబర్ 6:—

రాబోవు సంవత్సరమునకు చక్కెర 'కోటా' చక్కెరధర నిర్ణయించుటకు గాను సుగర్ సిండికేటువారు నేడు మధ్యాహ్నము సమావేశమై చర్చలు ప్రారంభించిరి. సభ 5 గంటలసేపుజరిగెను. కాని సభవారు నిర్ణయము నకురాలేదు. సభ తిరిగి రేపుఉదయము జరుగును.

సం॥ రా॥ ములు, బీహారునందలి చక్కెర సమస్యలవిషయమై చర్చజరిగెనని తెలియుచున్నది. చర్చసమయమున సం॥ రా॥ ల యొక్కయు, బీహారుప్రభుత్వం యొక్కయు ప్రతినిధులు ఆహ్వానముపై సభకువచ్చి, చర్చలలో పాల్గొనిరి. (అ. ప్రె.)

వీధులలో మంచెత్తుకోకుండ బిల్లు

నైజాంగారు రామోదించుట

దక్కను హైదరాబాదు, అక్

ఆంధ్రపత్రిక

ఆస్ట్రేలియా క్రొత్త మంత్రివర్గము

జర్మనీ నూతన యుద్ధవైఖరి

ఆంధ్రరాష్ట్ర సంపాదన - స్త్రీ ల ధ ర్మ ము

స్త్రీ స్వాతంత్ర్యం — హక్కులు

గంజాంజిల్లా 7-వ మహిళాసభ

శ్రీమతి వడ్డాది కమలాదేవి అధ్యక్షోపన్యాసము

(స్వకీయ నిలేఖిని)

బరంపురం, అక్టోబరు 4:—

నిన్న సాయంత్రము 4 గంటలకు బరంపురం ఆంధ్రమహిళా సమాజ ఆదరణక్రింద 7 వ గంజాం మండల మహిళాసభ సమాజ మందిరములో సుప్రసిద్ధ ఆంధ్రసంఘ సేవాపరాయణురాలును, విశాఖపట్టణ మహిళా సమాజసంఘాధ్యక్షురాలును అయిన శ్రీమతి వడ్డాది కమలాదేవిగారి అధ్యక్షతను జరిగెను.

ప్రప్రథమమున శ్రీమతి న్యాపతి రంగనాయకమ్మగారు యీ కాన్ఫరెన్సు ఆవశ్యకతను, ప్రయోజనాన్ని కొనియాడుచు శ్రీమతి వడ్డాది కమలమ్మగారిని అధ్యక్షస్థాన మలంకరింపగోరుతూ వారిని పుష్పమాలాలంకృతులగావించిరి. అనంతరము శ్రీమతి కమలాదేవిగారు తమ నధ్యక్షులుగా నెన్నుకొన్నందుకు కృతజ్ఞతను దెల్పి యిట్లుపన్యసించిరి.

స్త్రీ స్వాతంత్ర్యము-హక్కులు

స్త్రీ స్వాతంత్ర్యముగూర్చి మన మెన్నో సంవత్సరాలుండి పోరాడుచున్నాము. ఎన్నో సభలలో తీర్మానాలు చేశాము. కాని వన్నీ తీర్మానరూపంలోనేహరిచి కార్యరూపం దాల్చకుండా ఉన్నాయి. స్త్రీకి కూడా పురుషునితోపాటు ఆస్తిలో సమాన భాగం రావాలి. అసలు కుటుంబంలో పురుషునికున్న హక్కు స్త్రీకి లేదు. ఏరకపు స్వాతంత్ర్యము స్త్రీకి లేనే లేదు. ఏ కార్యసాధనకైనా పురుషుని ఆలోచన, సాధనసంపత్తి లేనిది, యే స్త్రీయును ఏ పనియు చేయలేకపోతోంది. అంటే స్త్రీకి బుద్ధిబలం తక్కువ అనికాదు. కాని ఆ బుద్ధిబలాన్ని అమలులో పెట్టుకునే హక్కు యింకా స్త్రీలకు ప్రసాదించబడుట లేదు. అది మన కందరికీ కావాలి.

'ఆస్తుల పంపకం గూర్చి స్థిరాస్తిమీద స్త్రీకి యెటువంటి హక్కూ లేదు'. అని ఇటీవల మద్రాసు హైకోర్టువారు తీర్పు యిచ్చారు. ఆ ప్రకారంచూస్తే స్థిరాస్తివిషయంలో స్త్రీకి మట్టేదీ సున్నా అన్నమాట. తండ్రి ఆస్తిలో గాని, భర్త ఆస్తిలో గాని స్త్రీకి పురుషునివలె సమానభాగం ఉండాలి. ఆస్తిపంపకములో సమానహక్కు మనకుండేటట్లు గట్టిగా ప్రయత్నించాలి. కుటుంబములో పురుషునికి ఎటువంటి బాధ్యతగలదో అటువంటిదే స్త్రీకికూడా ఉంది. సమాన బాధ్యత వహించినస్త్రీ సమానభాగమును కెందుకు హక్కుదారురాలుకాదు?

ఆంధ్రరాష్ట్ర ఆందోళన

ఈ ఆందోళన బయలుదేరిన దగ్గర నుండి యిప్పటికి ఎన్నో ప్రత్యేక రాష్ట్రాలు ఏర్పడ్డాయి. ఉత్కళము కూడా తమ రాష్ట్రాన్ని ఎలాగో సంపాదించుకొన్నారు. మనది ఎంతో నేపు ఆరంభశూరత్వం, ప్రయత్నమే కన్పిస్తోంది గాని వచ్చే సూచన ఏమీ కన్పించడంలేదు. డిగ్రీలు పొందిన మన ఆంధ్ర సోదరులంతా ఏమవుతున్నారో తెలియదు. మన పట్టణాల్లోకి పైరాష్ట్రాలవారు దిగుమతిఅవుతున్నారు. పైరాష్ట్రాలలో నా మరలను అడుగుపెట్టాయ్యారు. ఉన్నరాష్ట్రంలో మన హక్కు చెల్లడంలేదు. గనుక మనపని త్రిశంకుస్వర్గం అయిపోయింది. ఉన్నవూళ్లోనే సంపాదించుకున్న డిగ్రీలతో పొట్టకక్కుర్తికై నీచపుపనిచేయడానికి మనస్సాక్షిపై వూళ్లకు పోయిబాండ్రీలు పెట్టుకున్న ఆంధ్రయువకులు ఎంతో మందిఉన్నారు. వెప్పుకుంటే మనకే సిగ్గు. ఆంధ్రులమంటాము. కాని గట్టిగా ఆంధ్రములో మాట్లాడలేము. వ్రాయలేము. నాకు తెలుగు బాగా రాదండీ అని చెప్పుకోవానికి కూడా సిగ్గులేకుండాపోయింది మనకు. తెలుగుదేశంలో పుట్టి, తెలుగుతల్లికి బిడ్డలై, తెలుగువారి మధ్య ఆహార్నిశతిరుగుతూ ఏనభలోనైనా మాట్లాడమంటే 'నన్ను క్షమించండి ఇంగ్లీషులో మాట్లాడుతానని'నేవారు ఎంతోమంది ఉన్నారు. అటువంటివారిని ఎలా క్షమించడమో తెలియదు. ఈమోస్తరుగా మన ఆంధ్రత్వం జీలుగుతున్నంతకాలము ఆంధ్రరాష్ట్రం రావడం దుర్లభం. ఆదిలభ్యం కావడానికి భర్తలుగలభార్య, బిడ్డలుగల తల్లులు మిక్కిలి కృషిచేయాలి ఇప్పుడు గాకపోతే ముందెప్పుడో వస్తుందనుకోవడం మిథ్యావాదం. మనం అంతా ఒకటే అనుకోవాలి. మనలోమనకు భేదభావాలుననశించిపోవాలి. ఎక్కువతక్కువ అనే వ్యత్యాసదృష్టి ఎవ్వరికీ ఉండకూడదు. అన్నిటికీ ముఖ్యంవికమత్యం గనుక మనం అందరం పురుషులతోపాటు ఆంధ్రరాష్ట్ర సంపాదనకు దీక్షవహించాలి.

అంటరానితనం

మహాత్మాగాంధిగారు యిది యాపుమాలిపోవాలని ఎంతో పట్టుపట్టియున్నారు. మాలవాళ్లు చదువులోని కారణంచేత వాళ్లను మనం దూరంచేస్తున్నాము. వాళ్లే విద్యార్థులు పొంది మనపై అధికారులుగావస్తే వంగి వంగి సలాములు చేస్తాము. గనుక ఎక్కువతక్కువలు పాటించకూడదు. దేవునిసృష్టిలో అంతా ఒకటే. ఒకే మానవజాతి వుందిగాని ఇన్ని జాతులు లేవు. అంటరాని జాతి అనేది మనం స్వార్థపరులమై సృష్టించినదే గాని భగవన్నిర్మాణంకాదు. వారుకూడా మానవకోటిలోనివారే. వారిని మనం దరి చేరనీయక, వారిచేత సర్వచాకిరీ చేయించుకోడం అర్థంలేని వాదన. వారు శుచిశుభ్రతలు లేక అసహ్యంగా ఉంటారని కొందరంటారు. శుచి శుభ్రత లేని వాళ్లు ఒక్క యీపనులలోనే కాదు అగ్రజాతులనిపించుకున్న బ్రాహ్మణులలో కూడా అటువంటివారున్నారు. కాని పుట్టుకతోనే బ్రాహ్మణులైనకారణంచేత వారు ఎంత అసహ్యంగావున్నా అగ్రజాతిక్రిందేలెక్క. వారిని మనపక్క కూర్చోపెట్టుకుంటాము. అంటరానితనం రూపుమాపాలని మహాత్మగాంధి శతవిధాల బోధచేస్తు ప్రయత్నిస్తున్నారు. కాని యీ అంటరానితనం అనే విశాచం మన ఆడవాళ్లనే ముఖ్యంగా పట్టుకొని పీడిస్తోంది. ఉపన్యాసాల్లో ఎన్నో వింటారు. కాని ఆ హాల్లో నుంచి పైకి రాగానే ఎవరి ఆచారం వారిది. అసలు ఉపన్యాసాలిచ్చేవారే ఇచ్చేదొకటి చేసే దొకటి చేస్తూఉండగా వినేవారిమాట కేమిటి? ఈ చెవితో విని ఆ చెవిలోనుంచి విడిచేసి వెళ్లిపోతారంతే సందేహం లేదు.

జాతీయపరిశ్రమలు — ప్రోత్సాహము

దేశీయ పరిశ్రమలను ప్రోత్సహించి అభివృద్ధి చేయడం మనందరి డ్యూటీ. విదేశీయులను మనం కొంటున్నంతకాలము దేశీయ పరిశ్రమలు వృద్ధిలోకిరావు. మనం ఉపయోగించే సబ్బులు, పిన్నులు, స్నోలు, వగైరా టాయిలెట్ సామగ్రి అంతా విదేశీయరుచే. వాటివల్ల ఉపయోగం శూన్యం. అయినా సబ్బులతో రుద్దుకుంటేనే గాని తృప్తి ఉండదు. గనుక మనదేశంలో కూడా తయారవుతున్న వాటినే పిలైనంతవరకుకొంటూ భారత పరిశ్రమలను ప్రోత్సహించవలె నని సోదరులనందరిని కోరుచున్నాను.

శ్రీమతి కమలాదేవిగారింకను ఉపన్యసించుచు రైల్వేస్టేషన్లలో స్త్రీలకు ప్రత్యేకం బుక్కింగు ఆఫీసు ఉండవలెననియూ, రైలుబండ్లలో యిపుడున్నట్లుగా ఒకచోటగాక యింకొకబండి స్త్రీలకు ప్రత్యేకముండవలెననియూ, స్త్రీల కంపార్టుమెంటు టికెట్లు చెకింగు స్త్రీ ఆఫీసర్లే చేయుటకు వారలనియమించవలెననియు, పర్వదినాలలో సముద్రాలలో నదులలో స్నానాలు చేసేటందుకు స్త్రీలకు ప్రత్యేకంగా రేవులేర్పాటు చేయవలెననియూ, డాక్టరు పరీక్షకు స్త్రీలకు ఫీజు విధించరాదనియూ, ఆడనర్సులను ఆసుపత్రులలో గౌరవంగా చూడవలెననియు, స్త్రీల ఆరోగ్యకర్మకుల ననుసరించి స్నానము చేయుచు పరిశుభ్రముగ నుండవలెననియు, స్త్రీలకు పిల్లలకు ప్రత్యేకం పార్కు లుండవలెననియూ, కట్నాలు యివ్వకూడదు పుచ్చుకోకూడదనియు మున్నగు విషయములు జెప్పిరి.

శ్రీమతి కమలాదేవిగారు

వర్ధా వెళ్లనుండుట

బొంబాయి, అక్టోబర్ 5:—

ప్రపంచమంతటి దీర్ఘ పర్యటనవలని ఇటీవల బొంబాయికి తిరిగివచ్చిన శ్రీమతి కమలాదేవిగారు మహాత్మాగాంధిగారిని చూడ్డానికి మంగళవారం అక్టోబరు 7 వ తేదీన వర్ధాకు వెళ్తారు. నవంబరులో జరిగే బొంబాయి స్త్రీల సభకు అధ్యక్షత వహించడానికి ఆమె ఆహ్వానింపబడియున్నది. (అ. ప్రె.)

భారత భవిష్యత్తు

ఖాన్ అల్లాభక్షుకు సర్ సికిందరు ప్రత్యుత్తరం

అన్నివర్గములవారికి ప్రాతినిధ్యముండవలసినదే

బ్రిటనుకర్తవ్య నిరూపణ

లాహోరు, అక్టోబరు 6:—

బ్రిటిషు ప్రధాని భారతీయులను సంతృప్తికరమగు ప్రకటన గావించుచో భారతీయులలో దాదాపు అందరు మన యుద్ధప్రయత్నమునకు తోడ్పడెదరు మరియు భారతరాజ్యాంగ విధానమునకు నిర్మించుట కేర్పరుపబడు సంస్థలో నన్నివర్గముల వారు ప్రాతినిధ్యము వహింతురు." అని అసోసియేటెడ్ ప్రెస్‌వారితో మాట్లాడుచు పంజాబుప్రధాని సర్ సికందర్ హయత్ ఖాన్‌గారు చెప్పుచున్నారు. అక్టోబర్ 1 తే సర్ సికందర్ గావించియుండిన ప్రకటనను ఖాన్ బహదూర్ అల్లాబక్షు విమర్శించియుండెను. ఇప్పుడు సర్ సికందర్ చెప్పినమాటలు అల్లాబక్షుగారికి ప్రత్యుత్తరముగా చెప్పబడినవి. ఏదో ఒకమతమునకు మాత్రమే తాను అధికారము కోరుచుండెనని అల్లాబక్షుగారు గావించిన సూచనను సర్ సికందర్ నిరాకరించుచున్నాడు.

సర్ సికందర్‌గారు యీ క్రింది విధముగా చెప్పిరి:—

నేను అల్లాబక్షుగారి ప్రకటనను చూచితిని. నేను అక్టోబరు 1 తారీఖున చెప్పిన రెండువిషయములకును అపార్థముగావింపబడినందుకు నాకు దుఃఖము కలుగుచున్నది నేను చెప్పిన రెండువిషయము లేవనగా (1) నిర్ణీత కాలములో, బ్రిటిషు జాతీయ సమితియందు భారతదేశమునకు స్వతంత్ర, సమానభాగస్వామ్యము కలుగజేయబడునని స్పష్టముగా నిర్ద్వంద్వముగా మరియొక ప్రకటన చేయవలెను. (2) ఒక రాజ్యాంగవిధానమును నిర్ణయించుకొనవలసినదని ముఖ్యవర్గముల ప్రతినిధులను కోరవలెను. వీరు సమావేశమై ఒక రాజ్యాంగవిధానమును నిర్మించుకొనజాలరో స్వతంత్ర, సమానభాగస్వామ్య పద్ధతిగల సాధారణము రాజ్యాంగ విధానమును బ్రిటిషు ప్రభుత్వమువారే నిర్మింపవలెను. భారతదేశరక్షణమునకు తోడ్పడు వారితో నాలోచించి బ్రిటిషు ప్రభుత్వమువారిట్టి రాజ్యాంగవిధానమును నిర్మింపవలెను. ఫెడరల్ రాజ్యాంగము నేర్పరుపవలెనా, లేక కాన్ఫెడరేషను యేర్పరుపవలెనా, లేక మరియొక రాజ్యాంగ మేర్పరుపవలెనా యనువిషయము ఈ కమిటీ నిర్ణయమునకు వదలవలెను. నేను సూచించిన పద్ధతులమీద స్పష్టమగు ప్రకటన గావింపబడుచో నా దేశస్థులలో నత్యధికసంఖ్యాకులు ఉత్సాహపూర్వకముగా దాని నాహ్వానింతురనియు, దానివలన కలుగు ఫలితము సుస్పష్టమనియు నేను చెప్పియుంటిని. భారతీయులకు సంతృప్తి కలిగించు ప్రకటనమును బ్రిటిషుప్రధాని చేయుచో మన యుద్ధప్రయత్నములో భారతీయులలో దాదాపు అందరు తోడ్పడుదురుకనుపత్తురనియు, భారతరాజ్యాంగ నిర్మాణమునకై యేర్పరుపబడు సంస్థలలో ముఖ్యవర్గములవారందరికిని ప్రాతినిధ్యముండునని యు నేను ఊహించుచున్నాను. ప్రధాన స్పష్టముగా ప్రకటనచేసిన తరువాత గూడ తమ దేశరక్షణకై తోడ్పడనివారుండుచోటవారిని వదలిపెట్టి దేశముండుకు వెళ్లుటయే సముచితమని అల్లాబక్షుగారు అభిప్రాయపడుదురని తలతును. తమ దేశగౌరవమునకును రక్షణకును త్యాగము చేయుటకు సిద్ధముగానున్న దేశభక్తులను, ఇట్టి త్యాగము చేయుటకు సిద్ధముగాలేక తమధర్మమునకు తప్పినవారిని, అల్లాబక్షుగారు సమానస్థానమునం దుంచుదురనుట దురూహ్యము.

ఒకమతమువారికి అధికారము కోరుటలేదు

ఏదో ఒక తరగతికి, ఒకమతమునకు అధికారము, హక్కులు సంపాదింపవలెనని నేను కోరుచున్నానని అల్లాబక్షుగారనుట అధర్మము. అల్లాబక్షుగారు తన ప్రకటనలో నిట్లు చెప్పుచున్నాడు. "పంజాబులో నన్నితరగతుల, అన్నిమతములపక్షమున ప్రధాని హోదాలో యుద్ధప్రయత్నమునకుతోడ్పడుచున్నాననియు, ఒక మతపక్షమున తోడ్పడుటలేదనియు సర్ సికందర్‌గారు స్పష్టముగా చెప్పియేయున్నారు. ఇట్టియెడ, యుద్ధప్రయత్నమునకు తోడ్పడినందువలన కలుగు ఫలితము పంజాబులో నందరిచేతను అనుభవింపబడవలెనుగాని, ఒక్క మతమువారికి మాత్రమే లభించునని గాథముగా నాపింపదగియున్నది." (యు. ప్రె.

ఫెడరల్‌కోర్టు సమావేశం

సర్ మహమ్మద్ జఫరుల్లా పదవీస్వీకారము

న్యూఢిల్లీ, అక్టోబరు 7:—

ఎండకాలము సెలవులైనతరువాత ఫెడరల్‌కోర్టు నేడు తిరిగి సమావేశమయ్యెను.

కీ॥ శే॥ సర్ షా అహమ్మద్‌గారిస్థానాన ఫెడరల్‌కోర్టు న్యాయమూర్తిగా నియమింపబడిన సర్ మహమ్మద్ జఫరుల్లాగారిచేత ప్రధానన్యాయమూర్తి రాజభక్తి ప్రమాణము చేయించెను.

5 నిమిషములైనతరువాత ప్రధాన న్యాయమూర్తి ఇద్దరు న్యాయమూర్తులు న్యాయపీఠములనధిష్ఠించిరి.

సర్ జఫరుల్లాగారి నభినందించుచు సర్ హర్దుగాస్త్రీ అడ్వొకేటు జనరలు మాట్లాడెను. సర్ జఫరుల్లాగారు తనరీతి ప్రత్యుత్తర మొసంగిరి.

బర్తర్ఫు చేయబడిన సబ్ ఇన్‌స్పెక్టరు అపీలు

సరిహద్దు రాష్ట్రములో సబ్ ఇన్‌స్పెక్టరు పదవినుండి బర్తర్ఫుచేయబడిన ఒకఖాన్ ఫెడరల్‌కోర్టుకు అపీలుచేయుగోరగా కోర్టువారంగీకరించిరి.

ఆనీ కార్యదర్శి

జి. ఎస్. బాజ్ మెనుగారు

సిమ్లా, అక్టోబరు 6:—

ఖండాంతర భారతీయులశాఖ సభ్యుడైన ఎస్. ఎస్. అనీగారికి జి.ఎస్. బాజ్ మెనుగారు కార్యదర్శిగా నుండునని తెలియయున్నది. ఈతడు స్టేట్ కౌన్సిలులో సభ్యుడుగా నుండును. (ప్ర. వి.)

చేతను, ఒక్కతరగతి వారిచేతను అనుభవింపబడరాదు" నాస్థితి యిదియే.

మొఱట దేశమును రక్షించుకొనవలెను

దేశమునురక్షించుట మన ప్రథమకర్తవ్యము. ఇట్లు కానిచో రాజ్యాంగాభివృద్ధి కావలెనను కోర్కెయే అర్థరహితమగును. ప్రధాని క్రొత్తప్రకటన చేయవలెనని నేను చెప్పుటకు మరియొక కారణము గూడ కలదు. ఇదివరకు గావింపబడిన ప్రకటనలవలన భయముంది కొందరు యుద్ధప్రయత్నమునకు తోడ్పడకున్నారు. అట్టి వారందరు సంతృప్తికరమగు క్రొత్త ప్రకటన చేయుచో యుద్ధమునకు తోడ్పడుదురు. నా సూచన అంగీకరింపబడుచో భారత ప్రజలలో నధికసంఖ్యాకుల రాజకీయాశయములు తృప్తిపరుచుట మాత్రమే గాక, మన యుద్ధ ప్రయత్నమునకు సంపూర్ణమగు సహాయము కలుగచేయును. నా వైఖరి, పంజాబు వైఖరి స్పష్టమే. మన దేశముయొక్క గౌరవమును, భద్రతను కాపాడుట ప్రతి దేశభక్తుని విధ్యుక్తమగుటచే యుద్ధప్రయత్నమునకు హృదయపూర్వకముగా, మరతులేమియును లేకుండ తోడ్పడుటకు మేము కంకణము గట్టుకొనియున్నాము. సరియైన సమయమున బ్రిటిష్‌ప్రధాని ప్రకటన గావించుచో యితరులు మాతోపాటు తోడ్పడుదురు. మనము యుద్ధములో జయించి, మన దేశమునకు ఉపద్రవము లేకుండ కాపాడినతరువాతి అప్పటికిని బ్రిటిష్ ప్రభుత్వమువారు న్యాయసమ్మతమగు హక్కుల నొసంగకున్నచోమన రాజకీయ హక్కులను సాధించుట కెట్టి చర్య యవసరమో మనము విచారించుకొనవచ్చును. (అ. ప్రె.)

ఆంగ్లలిబరలుపత్రికవ్యాఖ్య

లండన్, అక్టోబర్ 5:—

సర్ సికందర్ హయత్‌ఖానుగారి కడపటి ప్రకటన పైవాఖ్యానము గావించుచు, లిబరల్ పార్టీ పత్రికయగు న్యూస్ క్రానికిల్ యిట్లు వ్రాయుచున్నది:—

"యుద్ధముసాగ కొలది, భారతదేశ సమస్య యెంతవిషమముగా నున్నదో మనకు స్పష్టమగుచున్నది. భారతదేశస్థితిగొప్ప ఉపద్రవములకు కారణభూతము కావచ్చును. గొప్ప అవకాశములకు గూడ కారణభూతము కావచ్చును. పంజాబు ప్రధాని సర్ సికందర్ హయత్ ఖాన్ వైఖరి వలన స్థితిగతు లెంత విషమముగా నున్నవో వ్యక్తము కాగలరు. సర్ సికందర్ అతివాది యని యెవ్వరు చెప్పజాలరుగదా!

"నేనుకోరిన ప్రకటన రెండు, మూడు వారములలో చేయబడనిచో భారతదేశజనులందలి రాజకీయ పార్టీలందును కలియగలేనని నేను నిస్సంశయముగా విజ్ఞాపనము గావించుచున్నాను" అని సర్ సికందర్ ఖాను చెప్పిన మాటలపై వ్యాఖ్యానము గావించుచు పత్రిక యిట్లు వ్రాయుచున్నది:—

"చాల శోచనీయమగు పొరబాటు గావింపబడెనుట నిజము. ఆంగ్ల - భారతసహకారభావమునకు తీరనిఅపకారము కలిగినది. చర్చిలు గావించినప్రకటనవలన భారతదేశములో కలిగిన అసంతృప్తిని విచారించి, అలస్యము, కాకముందే చర్చిలుగారుసమస్య నంతటిని పునరాలోచించునని గాఢముగా నాశింపదగియున్నది." (యు. ప్రె.

డక్కాలో మళ్లీ మతకలహములు

ఆర్గురు చనిపోవుట

ప్రధానమంత్రి ప్రకటన

డక్కా, అక్టోబరు 6:—

నిన్నరాత్రి యీవాళపొద్దున్న డక్కాలో మళ్లీ హిందువులకు ముస్లిములకు కొట్లాటలు జరిగాయి. ఆరుగురు చని పోయారు మరికొందరికి గాయాలుతగిలాయి. గాయాలు తగిలినవారినందరిని మిటుపర్డు హాస్పిటలుకు పంపారు. నిన్నసాయంకాలం సివిలుకోర్టు వద్ద అల్లరులు ప్రారంభమైనాయి. జిల్లా మేజస్ట్రేటు 144వ సెక్షను కరుఫ్యూ ఆర్డరును వెంటనే అమలులో పెట్టాడు. రాత్రి 7 మొదలు ఉదయం 6 గంటలవరకు 5 మందికంటే హెచ్చుగా వీధులలో తిరగరూడదు. డక్కారక్షణ స్కీమును కూడా అమలులోపెట్టారు.

సైనికులు వీధులలో గస్తీ తిరుగుతున్నారు.

బెంగాలుప్రధానమంత్రి ప్రకటన

"నే నీవాళ డార్జిలింగుకువెళుతున్నాను. డక్కాలో మళ్లీ కొట్లాటలు జరిగాయని నాకిప్పుడు తెలిసిందిగాని వివరాలు తెలియలేదు. నిన్న సంవత్సరంనుంచి డక్కాలో యీలాటి దౌర్జన్యాలు తరుచుగా జరుగుతూవున్నాయి. ఇది చాలా అపఖ్యాతికరము. ఈలాగు అల్లరులు జరగకుండా వుండుటకు హిందువులు ముస్లిములుకూడా గట్టిప్రయత్నం చెయ్యవలెను" అని ఫజలులుహకుగారు ప్రకటించారు. అటుతరువాత హకుగారు కలకత్తా నుంచి డార్జిలింగుకు బయలుదేరారు. (అ. ప్రె.)

ఏండ్లతరబడి అజీర్ణవ్యాధి

ఒక్కొక్కప్పుడు ప్రాణమును భరించుట దుర్భరముగా నుండెను

ఇప్పుడైతే ఎల్లప్పుడు ఇర్వింగ్స్ ఈస్ట్ వైట్

IRVING'S Yeast-Vite TONIC TABLETS

సీసాతప్పక మూ ఇంట్లో యుండితీరును

అయ్యా, నాభార్య మీ ఈస్టువైట్ బిళ్లలను సేవించినప్పటినుంచి, అది ఆమెకు ఎట్టి అద్భుతగుణమును చూపెట్టినదో మీకు తెలుపుట నా కర్తవ్యముగా నున్నది. కొన్ని ఏండ్లుగా భరింపనంతటి అజీర్ణవ్యాధిచే బాధపడుచుండెను. ఒక్కొక్కప్పుడు ప్రాణమును భరించుట దుర్లభముగా నుండెను.

ఇప్పుడు మా ఇంట్లో తప్పక ఒకసీసా యుండితీరును. కొన్ని నెలలనుండి దినమునకు రెండేసిబిళ్లలచొప్పున సేవించుచున్నది. ప్రారంభించినప్పటినుంచి నేటివరకు అజీర్తికి సంబంధించిన బాధ లేమియు లేవు.

ఇంతటి చిన్నసీసా ఎంత అద్భుతఫలము నొసంగునో ప్రజలు గ్రహించిన, వారే ఆశ్చర్యపడుదురు. ఆదాయము తక్కువగానుండు ఈదినాలలో ఒకసీసా ఈస్టువైట్‌బిళ్లలను కొనగ సన్నద్ధములో మీడబ్బును ఖర్చుపెట్టినవారగుదురు. ఇప్పటి రోగాలనుండి భయమున్నది యుండదు. మీకు ఇష్టమున్న ఈ ఉత్తరపు ఏభాగముపైనను ప్రచురణనిమిత్తము ఉపయోగించుటకు నా అభ్యంతరమేమియులేదు. ఇట్లు: డబ్ల్యు.పి. (W.P.)

"దీర్ఘకాలములో ఉపశమనము"

అయ్యా, నేను 12 నెలలనుండి తలనొప్పి, వాతరోగము వీటికి లోనైనాను. మీ ఈస్టువైట్ బిళ్లలను పరీక్షించు నిమిత్తము ఒక వారంక్రిందట ప్రారంభించితిని. దీనిఫలము ఇంతింతని చెప్పనలవిగాదు. ఒకవారంలోనే ఎంతో మేలుచేసినది. నావలనే బాధపడు నామిత్రులందరికి దీనినే సిఫారసు చేసెదను.

మీ కృతజ్ఞుడు, డబ్ల్యు.పి. (W.P.)

రహస్యము

బి, సిటమిన్ ధాతువులుగా నుండు పౌష్టిక సంబంధమైన ఉప్పు, గొప్ప దార్ఢ్య నలరాశియ ఇతర అవశ్యక సంబంధమైన మరియు విషయములు శాస్త్రోక్తముగా కలుపబడినవి. సర్వజన మందులవేరును సంపాదించుటకు ఇదియే రహస్యమగును, అక్కల్పనాశక్తులలో గుణమును మీపు బారికి అన్న ఇష్టవైటోకే ప్రథమస్థానము.

గుణము లేకున్న డబ్బు ఇవ్వబడు

"గుణము లేకున్న డబ్బు ఇవ్వబడును" అనుపదమును మీ ఇష్టమైన అంగీకరించుటకు లేకున్న ఇప్పుడైనా అంగీకరించుము. మీ ఆరోగ్యము చెడిన, నెమ్మదితనుక్క, తలనొప్పి, వాతరోగము ఇత్యాదులచే బాధపడుచున్న మీమిత్రునకైనా లేదా పిల్లలకైనా ఈస్టువైట్ బిళ్లల కిటి నోరందనివిగాకుము, అందులో గణుంధనవిషయిని సమీపించుము, మీకు తృప్తిగలుగు ఖర్చుకు ఉత్తరపుబిళ్లని గ్యారంటీ కీలుతో నేనా మాకు పంపుము. మీ డబ్బు మీకు వాపసు ఇవ్వబడును, ఇర్వింగ్స్ ఈస్టువైట్ బిళ్లలు అందరు కొనుటకుఅర్హత భారతలో కొరకును.

పోలీ మాన్యుఫ్యాక్చరర్సు:

ఇర్వింగ్స్ ఈస్టువైట్ లిమిటెడ్, వాడ్‌పర్తు-ఇంగ్లాండు.

Y. V. 7.

వాన - రైలుమార్గం చెడుట

మదరాసు, అక్టోబరు 7:—

మదరాసునకు 200 మైళ్ళదూరంనామూర్పు దక్షిణముల మధ్యగా ఛాయాయుండు పేర్పడినట్లు, తరువాత వాయవ్యదిక్కునకు పోయినట్లు వార్తవచ్చెను. దానివల్ల మదరాసులో గత రెండురోజులు చాల వర్షించెను. నిన్న ఉదయము 8 గంటలనుండి సాయంత్రం 5 గంటలలోపున 1-76 అం. పడెను. రాత్రంతా 2-25 అం. వర్షించెను. నగరంలో పల్లం ప్రాంతము లన్నియు నీటితో నిండినవి. కొన్ని ప్రమాదాలు సంభవించినవి. రెండు హిల్సు చెరువులో నిన్న 26.75 అడుగుల నీరు గలదు. నీరు డిరోజున 34.67 అ. లుండెను. ఆదివారం నుండి నేటి ఉదయంవరకు నగరానికి నాలుగు రోజులు సప్లయికి సరిపోయినంత నీరు పడినది. నేడు మదరాసులో బాగా ఎండకాయుచున్నది.

రైలుగండ్లు

ఎం. ఎస్. ఎం. రైలుమార్గమునందు మనబోరు—వెంకటాచలం స్టేషనుల మధ్య గండిపడినందున నిన్న కొంతసేపు రైళ్లు నిలచిపోయినవి. నిన్న ఉదయం మదరాసులో బయలుదేరిన గ్రాండు ట్రంకు ఎక్స్‌ప్రెసు గూడూరులో చాలసేపు నిలచి, లైను బాగయిన తరువాత వెళ్లినది. రాత్రివచ్చిన ఎక్స్‌ప్రెసు మూడుగంటలు ఆలస్యంగా వచ్చినది వాల్తేరువరకు రైలుమార్గం పొడుగున వాన అధికంగానున్నట్లు తెలియవచ్చెను.

నేడుదయం కలకత్తా మెయిలు 6 గంటలు ఆలస్యంగా వచ్చింది. గూడూరువద్ద రైలులైను మరమత్తునటయే కారణం.

డక్కా కొట్లాటలు

డాక్కా, అక్టోబరు 7:—

నిన్నను కొట్లాటలలో నిన్నను మరి ముగ్గురు గాయపడిరి. వారిలో ఒకడు ఆస్పత్రిలో చనిపోయెను. మొత్తం ఏడుగురు చనిపోయి, పదిమంది గాయపడిరి. 100 మంది కూడాలు అరెస్టుచేయబడిరి. రుకాబాలు మూసివేయుచున్నారు. నేడుదయం ఒకడు కత్తితో పొడవబడెను. (అ. ప్రె.)

కడప

గవర్నరుగారి రాక

(స్వకీయనిలేఖిని)

కడప, అక్టోబరు 5:—

మద్రాసు ప్రభుత్వపు గవర్నరుగారైన శ్రీ ఆర్థరు హోప్‌గారు నిన్న మధ్యాహ్నము, కడపకు కారులోవచ్చిరి. వీరు ఉదయము రావలసినదానికి వాతావరణము అనుమతించనందున కారులో బెంగుళూరునుంచి రావలసివచ్చెను. అందువే ఉదయము నిర్ణయించిన కార్యక్రమమెల్లను ఆటవేయబడెను. మధ్యాహ్నము కార్యక్రమమునకు మాత్రమే వారు రాగల్గిరి. వారు ఆఫీసర్సుక్లబు సందర్శించి సాయంకాలము బహిరంగసభకు హాజరైరి.

సభామంటపమునకు వచ్చినతోడనే శ్రీ పుల్లగూర శేషయ్యశెట్టి కడప మునిసిపలు సంఘ చేర్మన్‌గారువారిని మాలాలంకృతులు జేసిరి. శ్రీ జిల్లాకలెక్టరు యస్. రంగనాథన్ బి. బి. యి., ఐ. సి. యస్. గారు శ్రీ గవర్నరుగారికి యెరుకపరచిరి. యుద్ధకమిటీ సభ్యులెల్లరు నివేదికపై సంతకరించిరి. శ్రీ ఆర్. బాలసుబ్రహ్మణ్యఅయ్యరు జిల్లాజడ్జిగారు కూడా వేదిక నలంకరించిరి. వారు కమిటీ ఛాంజాజీగారయిన శ్రీ టి. యం. శేషాద్రిగారు శ్రీ గవర్నరుగారికి జరీమాల వేసిరి.

పురపాలక సంఘ అధ్యక్షులయిన శ్రీ పి. శేషయ్యశెట్టిగారు వాటర్‌వర్కు రిపోర్టును శ్రీ గవర్నరుగారికి అందజేయుచూ కడప పురప్రజా శ్రేయస్సులువారి తరపున వెయ్యి రూప్యములు అందజేసిరి.

[కార్యక్రమ విశేషములన్నియును ఆదివారం పత్రికయందు ప్రచురింపబడినవి.

ఆం. ప. సం.]

బ్రిటెను వైమానదాడి

నష్టమేమియులేదు

లండన్, అక్టోబరు 7:—

రాత్రి మొదటిజామున ఒక శత్రువిమానము ఇంగ్లాండు నైరుతిభాగమున బాంబులు వేసెను. వీనివలన జననష్టముగాని, ఆస్తినష్టగాని కలుగలేదు.

NACET BLADES

3 మేకుల రేజర్సుకు

నాసెట్ బ్లేడ్లు

నాసెట్ బ్లేడ్లు పల్చటి పదునైన అంచులతో నిజముగా సుఖమైన క్షౌరము నొసగును. మీకు ప్రతి నాసెట్ బ్లేడు త్వరగా సుభ్రముగా అమోఘమైన మనపైన క్షౌరము చేయునని నమ్మండి—ప్రతి క్షౌరము బీలయినంత సౌకర్యంతో అభినందనము.

"NACET" REGD. TRADE MARK MADE IN ENGLAND

I.N.B.I.

ఉచితము! ఉచితము!! ఉచితము!!!

రూ 25000/-లు విలువగల చేతిగడియారములు

స్త్రీ, పురుషుల పుస్తకములు ఉచితబహుమతులుగా యివ్వబడును.

మా "నారిజిత్ మాత్రలు" స్థంభీకరణశక్తిగలవి. దాని మొదటిపొత్తాలుకే మితిలేని ఆనందము దార్ఢ్యము కలుగును. పండుకొనుటకు ఒక్కగంట ముందుగా, యీ అద్భుత ఔషధము సేవించిన, దాని ఫలితమును మీరే ప్రత్యక్షముగా చూడగలరు. శక్తిహీనులు సైతము ఒకక్షణములో మహత్తరమైనశక్తిని పొందుదురు.

ఫ్రెంచి భాన్వర తైలము

ఇది ప్రశస్తమైన నూనె. నపుంసకత్వము, అంగవైకల్యము మొదలునవాటికి, దీనిని పైన రాచినవో బాగుగ పనిచేయును. శయనింపబోవుటకు ముందు దానిని వాడుచో మంచి ఆనందమును పొందుదురు. అది బలహీనమైన నరములకు తక్షణమే శక్తి నిచ్చును. పాశ్చాత్యులచేతను, భారతీయులచేతను విశేషముగా వాడబడుచున్నది.

ఎర్ క్లీన్

ఈమందు, శరీరపు యేభాగమునుండియైనను వెంట్రుకలను పోగొట్టును. దీనిని వాడిన చోట, జీవించియుండునంతవరకు తిరిగి వెంట్రుకలు పెరుగవు. చర్మము పట్టుపడెనున్నగాను, మెత్తగాను నుండును.

ప్రతి ఔషధముయొక్క సీసావె